VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI MEMBER QEAC No. E334
1-10-3, Ashok Nagar, Hyderabad-20, INDIA
:91(40) 27628104, 27674007
:victoria.ashoknagar@gmail.com
://www.victoriaoverseas.com

ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
సంపుటి: 3 సంచిక: 307, పేజీలు - 08
ఆదివారం, ఫిబ్రవరి 18, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY
CELL 9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

# బీఆర్ఎస్, బీజేపీ మధ్య
# పొత్తుల ముచ్చట్లు

## నిప్పు లేకుండా పొగ వస్తుందా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి కలిసి పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని ఢిల్లీ నుంచి ఓ లీక్ తెలంగాణకు వచ్చింది. ఒక్క సారిగా బ్లాస్ట్ అయింది. అయితే రెండు పార్టీల్లోని నేతలు స్పందించలేదు. రెండు రోజులుగా ఈ ప్రచారం జరుగుతున్నా అంతా మౌనం పాటించారు. కానీ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ మాత్రం స్పందించారు. బీఆర్ఎస్ తో పొత్తు అనే మాటే బీజేపీ డైరీలో లేదని కేవలం వలసల్ని ఆపడానికి కేసీఆర్ చేస్తున్న ప్రచారమని తేల్చేశారు. ఎన్డీఏలోకి చేర్చుకునేది లేదని స్వయంగా ప్రధాని చెప్పారని కూడా గుర్తు చేస్తున్నారు. అయితే బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి మాత్రం బండి సంజయ్ తో అయ్యేదీ లేదు పొయ్యేదీ లేదన్నారు. పొత్తులు ఉన్నా లేకపోయినా తన కుమారుడు మల్కాజిగిరి లోక్ సభ సీటు నుంచే పోటీ చేస్తారని ప్రకటించారు. అంటే బీఆర్ఎస్ నేత పొత్తును ఖండించలేదు సరి కదా ఉండవచ్చన్నట్లుగా మాట్లాడారు. పార్టీ హైకమాండ్ నుంచి సిగ్నల్స్ లేకపోతే ఇలాంటి వివాదాస్పద అంశంపై ఇలా తేలికగా స్పందించే అవకాశం ఉండదు.

### బీజేపీతో పొత్తుపై పార్టీ సీనియర్ల అభిప్రాయాలు తెలుసుకున్న కేసీఆర్.?

బీజేపీతో పొత్తు పెట్టుకుంటే ఎలా ఉంటుందని పార్టీ నేతల అభిప్రాయాలను కేసీఆర్ అడిగి తెలుసుకున్నారని ఆ పార్టీ లో ప్రచారం జరుగుతోంది. అయితే చాలా మంది నేతలు వ్యక్తిగతంగా స్పందించారని అంటున్నారు. మైనార్టీ ఓట్లు చేజారిపోతాయని కేసీఆర్ సైతం ఆందోళన వ్యక్తం చేశారని పార్టీ వర్గాలంటున్నారు. ఈ క్రమంలోనే.. బీజేపీ-బీఆర్ఎస్ పొత్తుపై అసెంబ్లీ లాబీల్లో జోరుగా చర్చ జరిగింది. బీజేపీతో పొత్తు ఉంటుందేమోనని మెజార్టీ ఎమ్మెల్యేలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లోనే బీజేపీ-బీఆర్ఎస్ పొత్తుపై క్లారిటీ వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే బీజేపీతో పొత్తుపై ఢిల్లీ స్థాయిలో చర్చలు నడుస్తున్నాయని కూడా అంటున్నారు. బీజేపీ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని గట్టిగా నమ్ముతున్నందున పార్టీని కాపాడుకోవడం సహా అనేక సమస్యల పరిష్కారం కోసం పొత్తులు మేలని కేసీఆర్ భావిస్తున్నట్లుగా చెబుతున్నారు.

### బీఆర్ఎస్, బీజేపీ కలిస్తే మంచి ఫలితాలు వస్తాయన్న సర్వేలు

తెలంగాణ లోక్‌సభ ఎన్నికలు కాంగ్రెస్‌కే

6లో

## లోక్‌సభ ఎన్నికలకు
# సర్వం సిద్ధం
### - సీఈసీ రాజీవ్ కుమార్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) లోక్‌సభతో పాటు దేశంలోని పలు రాష్ట్రాల అసెంబ్లీల కాలపరిమితి మరికొన్ని రోజుల్లో ముగియనుంది. ఈ క్రమంలోనే సార్వత్రిక ఎన్నికలకు పార్టీలు ఇప్పటికే అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. అభ్యర్థుల ఎంపిక, ఇతర పార్టీల నుంచి చేరికలు, ఎన్నికల ప్రచారాలు, ప్రత్యర్థి పార్టీలపై విమర్శలతో దేశంలో ఇప్పటికే ఎన్నికల వాతావరణం నడుస్తోంది. ఇక కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చే ఎన్నికల షెడ్యూల్ కోసం దేశ ప్రజలతోపాటు

6లో

## తెలంగాణలో బీజేపీ డబుల్
### - అధికారం పక్కా అంటున్న జేపీ నడ్డా



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ రాజధానిలో జరుగుతున్న బీజేపీ జాతీయ సమావేశాల్లో ఆపార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలంగాణపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈసారి తెలంగాణలో అధికారంలోకి వస్తామన్నారు. కొన్నిసార్లు ఓటమిలోకూడా గెలుపు ఉంటుందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో ఆ మేరకు విజయం సాధించామని

6లో

## తెలంగాణకు
# కళంకం కాళేశ్వరం
### - తప్పులు అంగీకరించకుండా ఎదురుదాడికి దిగుతున్నారని సీఎం రేవంత్ ఆగ్రహం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నీటి పారుదల రంగంపై తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో శనివారం శ్వేతపత్రం విడుదల చేసింది. దీనిపై చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాడీవేడీ వాదనలు సాగాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు, మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పై అభ్యంతరం తెలిపారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వర ప్రదాయిని కాదని కళంకంగా మారిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లలో తెలంగాణను దివాళా తీయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నీటి పారుదల రంగంపై విపక్షాలు అభిప్రాయం చెప్పాయి. ఇతరులు ఇచ్చే నివేదికను

6లో

## ఇన్సాట్ 3డీఎస్
# శాటిలైట్ సక్సెస్
### - నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ ఎఫ్14 రాకెట్

6లో



# వైసీపీలో ఆ అభ్యర్థులకు రిలీఫ్
### - సీఎం జగన్ కీలక నిర్ణయం



అమరావతి (ప్రశ్న న్యూస్) ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితా పై సీఎం జగన్ తుది కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే ఏడు విడతలుగా ఇంఛార్జ్ లను ప్రకటించారు. మరో జాబితా విడుదలకు నిర్ణయించారు. ఇదే సమయంలో గత ఆరు విడతల్లో ప్రకటించిన జాబితాలో ఇంఛార్జ్ ల్లోనూ కొందరి మార్పులు తప్పవని తెలుస్తోంది. ఇదే సమయంలో జాబితాల్లో ప్రకటించని సీట్ల విషయంలో కొంత డైలమా కొనసాగుతున్న వేళ వైసీపీ ముఖ్య నేతలు వీటి పైన స్పష్టత ఇచ్చారు.

### అభ్యర్థుల ఖరారు

ముఖ్యమంత్రి జగన్ ఇప్పటికే 31 మంది సిట్టింగ్ లకు సీటు నిరాకరించారు. పెద్ద సంఖ్యలో సీట్లలో మార్పులు చేసారు. అందులో మంత్రులు ఉన్నారు. ఈ సమయంలో మరో రెండు జాబితాల్లో ఇంఛార్జ్ ల మార్పు ఉంటుందని చెబుతున్నారు. 2019 ఎన్నికల్లో వైసీపీ 22 మంది ఎంపీలను గెలుచుకుంది. ప్రస్తుతం సిట్టింగ్ ఎంపీల్లో మిథున్ రెడ్డి, రెడ్డప్ప, నందిగం సురేష్, డాక్టర్ గురుమూర్తి, అవినాశ్ రెడ్డిని తిరిగి కొనసాగించటం ఖాయంగా కనిపిస్తోంది. పలువురు ఎమ్మెల్యేలను ఎంపీలుగా ఈ సారి బరిలోకి

6లో

## నీటి ప్రాజెక్టులపై
# తెలంగాణ అసెంబ్లీలో శ్వేతపత్రం
### - గత ప్రభుత్వంపై ఉత్తమ్ ఘాటు విమర్శలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు హాట్‌హాట్‌గా సాగుతున్నాయి. ఇవాళ సభలో ఇరిగేషన్‌పై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేసింది. నీటి ప్రాజెక్టులపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సభలో వైట్‌పేపర్ రిలీజ్ చేసి మాట్లాడారు. ఇది స్వతంత్ర్య భారత దేశంలోనే అతి పెద్ద కుంభ కోణం అని ఆరోపించారు. కీలకమైన బ్యారేజ్ ఇలా నాణ్యత లోపంతో కుంగిపోవడం చాలా దురదృష్టకరమని కామెంట్ చేశారు. వందేళ్లు భద్రంగా ఉండాల్సిన కట్టడం మూడేళ్లకే కుప్పకూలిందన్నారు. గత ప్రభుత్వ అవినీతి వల్ల ప్రాజెక్టు కుప్పకూలిందన్నారు. నీటి ప్రాజెక్టులపై సభ్యులకు పూర్తి అవగాహన కల్పించేందుకు అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తున్నామని మంత్రి ఉత్తమ్ వివరించారు. కాళ్వేశ్వరంలో మేడిగడ్డ కీలకమైన బ్యారేజు అని తెలిపారు. ఇది గుండెకాయలాంటిదన్నారు. అలాంటి బ్యారేజ్ నిర్మాణంలో లోపారు కారణంగా ప్రాజెక్టు ప్రమాదంలో పడిందని ఆరోపించారు. అవగాహన లేకుండానే దీని నిర్మాణం చేపట్టారని విమర్శించారు. వందేళ్లు ఉండాల్సిన ప్రాజెక్టు మూడేళ్లకే కుంగిపోయిందంటే పరిస్థితి అర్థం

6లో

# త్వరలో వైసీపీ భూస్థాపితం
### - తొక్కుకుని వెళ్తామని చంద్రబాబు హెచ్చరిక



బాపట్ల (ప్రశ్న న్యూస్) ఎన్నికలకు ముందు ఏపీకి నాలుగో రాజదాని అంటున్నాని జగన్ పని అయిపోయిందని టీడీపీ అధినేత చంద్రబాబు మండిపడ్డారు. పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లులో నిర్వహించిన రా.. కదలి రా బహిరంగసభలో చంద్రబాబు ప్రసంగించారు.


### - బీజేపీతో విబేధించింది రాష్ట్రం కోసమే

అమరావతి పూర్తయితే రాష్ట్రం పరిస్థితి మరోలా ఉండేది. ఆనాడు బీజేపీతో విభేదించింది ప్రజల కోసం రాష్ట్రం కోసమే. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానన్న జగన్ ఎందుకు మౌనంగా ఉన్నారు. కేంద్రం సాయం చేస్తామన్నా తీసుకోలేని పరిస్థితిలో ఉన్నారు ఎన్నికల ముందు అమరావతే రాజధాని అని జగన్ చెప్పాడా, లేదా? అసెంబ్లీ సాక్షిగా అమరావతి రాజధాని అన్నాడా లేదా? అని ప్రశ్నించారు. గెలిచాక ఎందుకు మాట మార్చావ్? అని నిలదీశారు. "ఆ తర్వాత మూడు రాజధానులు అన్నాడు ఇప్పుడు మళ్లీ హైదరాబాద్ ను నాలుగో రాజధాని అంటున్నాడు అని ఎద్దేవా చేశారు. బిచ్చమెత్తుకుంటే ఎవరైనా ఆస్తిలో వాటా ఇస్తారా.? హైదరాబాద్ పది సంవత్సరాలు ఉమ్మడి రాజధాని. మేం నష్టపోయాం, మేం చేతకాని వాళ్లం. పనికిరానివాడు ముఖ్యమంత్రి అయ్యాడు. మేం మళ్లీ వస్తాం ఓ పక్కన ఉంటాం అంటే ఒప్పుకుంటారా.?"

6లో

## కేసీఆర్ పేరు చెడగొట్టాలనేది
# రేవంత్ రెడ్డి ముఖ్య ఉద్దేశ్యం

- కావాలనే మేడిగడ్డ ప్రాజెక్టు రిపేర్‌ను ఆలస్యం చేస్తున్నారని ఆరోపణ
- లేకపోతే రిపేర్ చేయడానికి ఆలస్యం ఎందుకో చెప్పాలని నిలదీత
- తమపై కోపంతో రైతుల్ని ఇబ్బంది పెట్టవద్దని విజ్ఞప్తి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మా పార్టీ అధినేత కేసీఆర్ పేరు చెడగొట్టాలనేదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య ఉద్దేశ్యమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. కావాలనే మేడిగడ్డ ప్రాజెక్టు రిపేర్‌ను ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు. లేకపోతే రిపేర్ చేయడానికి ఆలస్యం ఎందుకో చెప్పాలని నిలదీశారు. తమపై కోపంతో రైతుల్ని ఇబ్బంది పెట్టవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులకు సంబంధించి ఏ విచారణకైనా తాము సిద్ధమని మూడోసారి చెబుతున్నానని అన్నారు. నీటి పారుదల రంగంపై తెలంగాణ ప్రభుత్వం శనివారం అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. ఈ అంశంపై చర్చ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్వేతపత్రంలో అన్నీ అవాస్తవాలే అన్నారు. గత ప్రభుత్వంపై బురదజల్లేందుకు ఈ శ్వేతపత్రాన్ని తీసుకు

6లో

## ఘనంగా కొల్చారం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**- విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండలంలోని ప్రాథమిక ఉన్నత గర్ల్స్ హైస్కూల్లో శనివారం నాడు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులే అయ్యే వేళన పాఠశాలలో పండగ వాతావరణం నెలకొల్పారు విద్యార్థులు తమ విధులు నిర్వహిస్తూ పాఠశాల హెచ్ఎంగా భార్గవి, ఎంఈఓ ప్రణవి, డిఇఓ అంజలి , కలెక్టర్ గా సాహితి, తమ బాధ్యతయుతంగా విద్యార్థులందరూ ఉపాధ్యాయులుగా మారినందుకు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న సమయంలో ఉపాధ్యాయులు మాకోసం ఎంత తపిస్తున్నారు మేము ఉపాధ్యాయులు అయిన తర్వాతనే మాకు అర్థమైందనే విద్యార్థులు పేర్కొన్నారు ఇప్పటికైనా ఉపాధ్యాయుల మాట వింటూ ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల అడుగుజాడలోని నడుచుకుంటామని అలాగే పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొస్తామని విద్యార్థులు ఉపాధ్యాయులకు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శశికళ, సునీత , ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై పుష్పరాజు ను సన్మానించిన నర్సాపూర్ మండల ఓబిసిసెల్ అధ్యక్షుడు అశోక్ గౌడ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) నర్సాపూర్ నూతన ఎస్సైగా పుష్పరాజు గా బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఎస్సై పుష్ప రాజును శనివారం నాడు పోలీస్ స్టేషన్ లో ఓ బి సి సెల్ నర్సాపూర్ ఉప సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షులు అశోక్ గౌడ్ మర్యాదపూర్వ కలిసి ఎస్సైని శాలువతో పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఓ బి సి సెల్ అధ్యక్షుడు అశోక్ గౌడ్ మాట్లాడుతూ నర్సాపూర్ మండలంలోని ప్రజలకు శాంతి భద్రత విషయంలో ప్రజలకు సహకరించాలని అలాగే పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా నర్సాపూర్ ఎస్ఐ పుష్ప రాజు మాట్లాడుతూ పోలీస్ శాఖ ఉద్యోగం రావడం తమ పూర్వ జన్మలో చేసుకున్న పుణ్యం అని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో శివంపేట మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరసింహా చారి యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవంచ చందు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణకు ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలి

**న్యాయవాద దంపతుల హత్యలో అసలైన దోషులకు శిక్ష పడాలి**

**అప్పుడే న్యాయవాద దంపతుల ఆత్మకు శాంతి చేకూరుతుంది**

**మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కెవిఎల్ఎన్ హరిబాబు**



మంథని( ప్రశ్న న్యూస్ ) న్యాయవాదుల రక్షణ కొరకు న్యాయవాదుల ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె వి ఎల్ ఎన్ హరిబాబు కోరారు. గత మూడు సంవత్సరాల క్రితం ఇదే రోజున దారుణ హత్యకు గురైన హైకోర్టు న్యాయవాదులు గట్టు వామన్ రావు నాగమణి దంపతుల హత్యలో అసలైన అంతకులకు కఠిన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం మంథని బార్ అసోసియేషన్ గదిలో గట్టు దంపతుల చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టపగలు నడిరోడ్డుపై పాషా విషయంగా హత్య చేసిన వారిపైన అలాగే ఈ హత్య వెనుక ఉన్నటువంటి వారి పైన సిబిఐతో దర్యాప్తు జరిపించి శిక్షించాలన్నారు. అప్పుడే అన్యాయవాదుల దంపతుల ఆత్మకు శాంతి చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ హత్యలు జరిగిన తీరుపై ప్రజలకు అందరికీ వాస్తవాలు తెలుసని ఆయన అన్నారు. ఈ హత్య వెనుక ఉన్నటువంటి వారిని ఇప్పటికీ చట్టం ముందుకు తీసుకు రాలేదని ఆయన ఆరోపించారు. అలాగే న్యాయవాదుల ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలన్నారు. ఈ హత్య విషయం రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా జాతీయస్థాయిలో ఎంతో సంచలన సృష్టించిందని ఆయన గుర్తు చేశారు. న్యాయవాది ఇనుముల సతీష్ మాట్లాడుతూ ఫిబ్రవరి 17 2021 న మిట్ట మధ్యాహ్నం నడిరోడ్డుపై అందరు చూస్తుండగానే న్యాయవాద దంపతులను పాసవికంగా నరికి చంపిన సంఘటన ప్రజల గుండెల్లో ఇప్పటికి చదిరిపోలేదని ఆవేదన చెందారు. ఈ హత్యల విషయంలో అసలైన దోషులను కట్నంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు చందుపట్ల రమణ కుమార్ రెడ్డి, న్యాయవాదులు శశిభూషణ్ కాచే, బోట్ల ఆంజనేయులు, కటకం శ్రీనివాస్, ఆర్ల నాగరాజు, ఇరుగాల సంతోష్, ఏ రాజేందర్, ఈ సంతోష్, యు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా షర్మిల కుమారుడి వివాహం

## - జగన్ దూరం





జోధ్‌పూర్ (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహం ప్రియ అట్లూరితో ఘనంగా జరిగింది. రాజారెడ్డి వివాహ వేడుకలు రాజస్థాన్ రాష్ట్రంలోని జోధ్‌పూర్‌లో ఘనంగా జరిగాయి. జోధ్‌పూర్ ప్యాలెస్‌లో రాజారెడ్డి, ప్రియ అట్లూరి వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఇరు కుటుంబసభ్యులు, సన్నిహితులు మాత్రమే ఈ వివాహానికి హాజరయ్యారు. కాగా, గత మూడు రోజులుగా పెళ్లి వేడుకలు జరుగుతున్నాయి. 16 నుంచి 18 వరకు వివాహ వేడుకలో భాగంగా 16వ తేదీన సంగీత్, మెహందీ కార్యక్రమం జరిగింది. శనివారం సాయంత్రం ఐదున్నర గంటలకు రాజారెడ్డి, ప్రియలు బంధుమిత్రుల సాక్షిగా ఒక్కటయ్యారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు షర్మిల సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. దీంతో ఈ ఫొటోలు వైరల్ అయ్యాయి. పెళ్లి ఫొటోలు బయటకు రాలేదు కానీ హల్దీ ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. వైట్ అండ్ వైట్ డ్రెస్‌లో నూతన వధూవరులు ముస్తాబవగా మిగిలినవారంతా పసుపు దుస్తుల్లో కనిపించారు. రాజా రెడ్డి, ప్రియల ఇరుకుటుంబాలు ఈ ఫొటోలలో కనిపించారు. షర్మిల, ఆమె భర్త అనిల్ కుమార్, కూతురు అంజలి, తల్లి విజయమ్మ రాజా రెడ్డి పక్కన ఉండగా.. ప్రియ తల్లిదండ్రులు, ఆమె సోదరుడు మరోపక్క నిలబడి ఉన్న ఫొటో ఆకట్టుకుంటోంది. కాగా, ఫిబ్రవరి 18న ఉదయం 11 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు జరగనున్నాయి. సాయంత్రం తలంబ్రాల వేడుక జరగనుంది. కాగా, ఈ వివాహ వేడుకలకు షర్మిల సోదరుడు, ఏపీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి దూరంగా ఉన్నారు. కొన్ని పనుల కారణంగా ఆయన ఈ వేడుకకు హాజరుకానట్లు తెలిసింది. అయితే, నూతన వధూవరులు ఇంటికి తిరిగి వచ్చాక జగన్ స్వయంగా వారిని కలిసి ఆశీర్వాదాలు ఇవ్వనున్నట్లు తెలిసింది.

# మూడు కీలక బిల్లులు ఆమోదించుకున్నాం

## - తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు

**- బీసీ కుల జనగణన తీర్మానాన్ని విజయవంతంగా ప్రవేశపెట్టినట్లు వెల్లడి**

**- బడుగు, బలహీన వర్గాలకు నిధులు, విధులు ఇచ్చే విధంగా మొట్టమొదటి అడుగు పడిందని వ్యాఖ్య**

**- కాంగ్రెస్‌తో సమానంగా బీఆర్ఎస్‌కు శాసన సభలో సమయం ఇచ్చామన్న శ్రీధర్ బాబు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఈ అసెంబ్లీ సమావేశాల్లో మూడు కీలక బిల్లులను ఆమోదించుకున్నట్లు తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. నీటి పారుదల రంగంపై తెలంగాణ ప్రభుత్వం శనివారం అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని విడుదల చేసి చర్చ నిర్వహించింది. ఆ తర్వాత స్పీకర్ శాసన సభను నిరవధికంగా వాయిదా వేశారు. అనంతరం శ్రీధర్ బాబు శాసన సభకు సంబంధించిన వివరాలను మీడియాకు వివరించారు. ప్రతిపక్ష పార్టీ ఏం చేసినా తాము నిర్మాణాత్మకంగా వ్యవహరించామన్నారు. మూడు కీలక బిల్లుల్లో భాగంగా బీసీ కుల జనగణన తీర్మానాన్ని విజయవంతంగా ప్రవేశపెట్టినట్లు చెప్పారు. చరిత్రలో నిలిచే ఘట్టం ఈ సమావేశాల్లో జరిగిందని కులగణన చేపట్టి సంఖ్యాపరంగా అవకాశాలు కల్పించే బాధ్యతను తాము తీసుకున్నామన్నారు. తద్వారా బడుగు, బలహీన వర్గాలకు నిధులు, విధులు ఇచ్చే విధంగా మొట్టమొదటి అడుగు పడిందన్నారు. సమయం వృథా కాకుండా సభను నడిపించే ప్రయత్నం చేశామన్నారు. చర్చల్లో 59 మంది సభ్యులు పాల్గొన్నారని తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో అర్థవంతమైన చర్చ జరిగిందన్నారు. 45 గంటల 32 నిమిషాల పాటు శాసన సభ జరిగినట్లు తెలిపారు. ఈ సమావేశాల్లో అధికార కాంగ్రెస్‌తో సమానంగా బీఆర్ఎస్‌కు దాదాపు సమాన సమయం ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి 8 గంటల 43 నిమిషాల సమయం కేటాయిస్తే, బీఆర్ఎస్‌కు 8 గంటల 41 నిమిషాలు, బీజేపీకి 3 గంటల 48 నిమిషాలు, మజ్లిస్ పార్టీకి 5 గంటలు, సీపీఐకి 2 గంటల 55 నిమిషాల సమయం ఇచ్చినట్లు చెప్పారు.

## తెలంగాణ భవన్‌లో

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## - 1000 మంది ఆటో డ్రైవర్లకు ఇన్సురెన్స్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70 వ జన్మదిన వేడుకలు శనివారం తెలంగాణ భవన్ లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ భవన్లో జరిగిన ఈ సంబరాలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు సీనియర్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు హాజరయ్యాయి. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ ఈ సంబరాల ఏర్పాట్లను, నిర్వహణను చేశారు. ఈ వేడుకలకు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**- 1000 మంది ఆటో డ్రైవర్లకు ఇన్సురెన్స్**

ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జన్మదిన వేడుకల సందర్భంగా తలసాని సాయి కిరణ్ యాదవ్ సహకారంతో 1000 మంది ఆటో డ్రైవర్ లకు ఒకొక్కరికి లక్ష రూపాయల కవరేజీతో కూడిన ఇన్సురెన్స్ పత్రాలను ఇచ్చారు. 10 మంది దివ్యాంగులకు వీల్ చైర్ లను కేటీఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ 70 వ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా తయారు చేయించిన 70 కిలోల భారీ కేక్ ను రాజ్యసభ సభ్యులు కేశవరావు, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, మాజీ మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి కేటీఆర్ కట్ చేశారు. అనంతరం కేసీఆర్ జీవితం, రాజకీయ మైలురాళ్లు, తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో ప్రత్యేకంగా రూపొందించిన అతనే ఒక చరిత్ర డాక్యుమెంటరీని ప్రదర్శించారు. డాక్యుమెంటరీ ని గొప్పగా చేశారని తలసాని సాయి కిరణ్ యాదవ్ ను కేటీఆర్ అభినందించారు. తెలంగాణ భవన్ ఆవరణలో తెలంగాణ ఉద్యమం, కేసీఆర్ ఆమరణ దీక్ష విశేషాలను వివరించేలా ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**- కార్యకర్తల కుటుంబాలకు చెక్కుల పంపిణీ**

పార్టీ కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటూ ఆదుకుంటుందని మాజీమంతరులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీలు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ప్రమాదవశాత్తు మరణించిన 70 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఒకొక్కరికి 2 లక్షల రూపాయలు చొప్పున ప్రమాద భీమా క్రింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ మాజీ స్పీకర్ మధుసూదనాచారి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సోమా భరత్ కుమార్, సీనియర్ నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కేసీఆర్ జన్మదిన వేడుకలలో ఎంపీలు రంజిత్ రెడ్డి, బీబీ పాటిల్, బడుగుల లింగయ్య యాదవ్, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, నిరంజన్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ అసెంబ్లీ స్పీకర్ మధుసూదనా చారి, మాజీ కార్పోరేషన్ చైర్మన్ లు సోమా భరత్ కుమార్, అనిల్ కుమార్ కూర్మాచలం, వాసుదేవ రెడ్డి, దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, మేడే రాజీవ్ సాగర్, సతీష్ రెడ్డి, మసి ఉల్లా ఖాన్, పలువురు కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# హిరోషిమా, నాగాసాకి అణుబాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?

1945 సంవత్సరం వస్తూ వస్తూనే జపాన్‌లో సామాన్యుల జీవితాలను నరకప్రాయం చేసింది. షాపుల్లో గుడ్లు, పాలు, టీ, కాఫీలు పూర్తిగా మాయమయ్యాయి. పాఠశాలల మైదానాల్లో, ఇంటి ఆవరణల్లో కూరగాయలు పెంచుకుని వాటినే తినేవారు. పెట్రోల్ సామాన్యులకు అందనంత ఖరీదైన వస్తువుగా మారిపోయింది. రోడ్లపై ఎక్కడా సొంత కార్లు పరుగులు తీస్తూ కనిపించేవి కావు. హిరోషిమా రహదారుల్లో ఎక్కడచూసినా సైకిళ్లలో, కాలినడకన వెళ్లే జనం, సైనికుల వాహనాలే కనిపించేవి. 1945 ఆగస్ట్ 6.. ఉదయం 7 గంటలకు దక్షిణం వైపు నుంచి వస్తున్న అమెరికా విమానాలను రాడార్లు పసిగట్టాయి. చెవులు చిల్లులు పడేలా హెచ్చరిక సైరన్ మోగింది. జపాన్ అంతటా రేడియో కార్యక్రమాలను నిలిపివేశారు. జపాన్‌లో అప్పటికే పెట్రోల్ నిల్వలు నిండుకున్నాయి. దాంతో ఆ విమానాలను అడ్డుకోడానికి జపాన్ తమ విమానాలను పంపించలేకపోయింది. 8 గంటలకు హెచ్చరిక సైరన్ ఆగింది. రేడియో కార్యక్రమాలు మళ్లీ మొదలయ్యాయి. 8 గంటల 9 నిమిషాలకు అమెరికా వైమానిక దళం కల్నల్ పాల్ టిబెట్స్ తన బీ-29 విమానం 'ఎనోలా గే' ఇంటర్ కమ్‌లో ఒక ప్రకటన చేశారు. 'మీ గాగుల్స్ తీసుకోండి, వాటిని మీ నుదుటిపై పెట్టుకోండి' అన్నాడు.

## కౌంట్ డౌన్ మొదలవగానే




'కౌంట్ డౌన్ మొదలవగానే, వాటిని మీ కళ్లకు పెట్టుకోండి. మీకు కింద భారీ వెలుగు కనిపించకుండా పోయేవరకూ వాటిని అలాగే ఉంచుకోండి'. విమానం పొట్టలో 3.5 మీటర్ల పొడవు, 4 టన్నుల బరువుతో బ్లూ-వైట్ రంగులతో ఉన్న 'లిటిల్ బాయ్' బాంబు ఉంది. దానిని టాప్ సీక్రెట్ మన్‌హాటన్ ప్రాజెక్ట్ కింద లాస్ అలామోస్, న్యూ మెక్సికోలో ఉన్న ప్రయోగశాలల్లో తయారు చేశారు. దాని తయారీని చాలా రహస్యంగా ఉంచారు. ఎంత రహస్యంగా అంటే, అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ మరణించాక, ఉపాధ్యక్షుడు హారీ ట్రూమెన్ కొత్త అధ్యక్షుడి బాధ్యతలు తీసుకునే వరకూ ఆయనకు కూడా దాని గురించి తెలీదు. 'ఎనోలా గే' కుడి రెక్క నుంచి పది మీటర్ల దూరంలో ఒక కిలోమీటర్ వెనుక 'గెట్ ఆర్టిస్ట్' అనే ఇంకో బీ-29 విమానం ఎగురుతోంది. అక్కడ మూడో బాంబర్ కూడా వెళ్తోంది. దానిని జార్జ్ మార్క్వర్డ్ నడుపుతున్నారు. ఆయనకు ఫొటోలు తీసే బాధ్యత మాత్రమే అప్పగించారు. సరిగ్గా 8 గంటల 13 నిమిషాలకు 'ఎనోలా గే, బాంబార్డియర్ మేజర్ టామ్స్ ఫ్రేబీకి హెడ్ ఫోన్లో 'ఇటీజ్ ఆల్ యువర్స్' అని కల్నల్ పాల్ టిబెట్స్ సందేశం వినిపించింది.. తర్వాత ఆయన ఇంటర్‌కామ్‌లో 'మీ గాగుల్స్ పెట్టుకోండి' అన్నాడు. ఫ్రేబీకి తన గాగుల్స్ నుంచి టార్గెట్ ఏఓఐ బ్రిడ్జ్ కనిపించగానే, 'ఐ హావ్ గాటిట్' అని అరిచాడు.

## హీరోషిమాపై పడిన లిటిల్ బాయ్



సరిగ్గా 8 గంటల 15 నిమిషాలకు 'ఎనోలా గే' నుంచి బయటకు వచ్చిన లిటిల్ బాయ్ హిరోషిమా మీద పడడం మొదలైంది.. 'ఎనోలా గే' నుంచి లిటిల్ బాయ్ కిందకు రావడానికి 43 సెకన్లు పట్టింది. గాలులు వేగంగా వీస్తుండడంతో అది తన లక్ష్యం ఏఓఐ బ్రిడ్జికి 250 మీటర్ల దూరంలో ఉన్న షీమా సర్జికల్ క్లినిక్ పైన పడింది. అది పేలినపుడు ఆ శక్తి 12,500 టన్నుల టీఎంటీతో సమానంగా ఉంది. ఆ ఉష్ణోగ్రత హఠాత్తుగా 10 లక్షల సెంటీగ్రేడ్‌కు చేరింది. 'ద గ్రేట్ ఆర్టిస్ట్'లో ఉన్న పైలెట్ మేజర్ చార్లెస్ స్వీనీ పైనుంచి చూసినపుడు విశాలంగా ఉన్న ఒక అగ్నిగోళం ఏర్పడడం కనిపించింది. ఒకే ఒక్క క్షణంలో నగరంలోని కాంక్రీట్ భవనాలు తప్ప భూమిపై వస్తువులన్నీ మాయమైపోయాయి. విస్ఫోటనం తీవ్రతతో గ్రౌండ్ జీరో నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న అన్ని భవనాల కిటికీ అద్దాలూ ముక్కలైపోయాయి.

## ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది?



హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్ బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హావ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్ పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్ సందేశం పంపించాడు.

## ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది.?



హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్ బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హావ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్ పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్ సందేశం పంపించాడు.

## బాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?



జపాన్ నౌకా దళం డ్రాఫ్ట్‌మెన్ సుతోమూ యామాగూచీ దృష్టి పైన ఎగిరే విమానంపై పడింది. విమానం నుంచి ఒక చిన్న నల్లటి వస్తువు కింద పడుతుండడం కనిపించింది. తర్వాత క్షణంలోనే అతడికి కళ్ల ముందు చూపు పోయేంత వెలుగు వచ్చింది. అతడి అవయవాలన్నీ పనిచేయడం మానేశాయి. దాంతో చేతులతో కళ్లు మూసుకున్న అతడు నేలపై బోర్లా పడిపోయాడు. కింద భూమి కంపించడంతో యామాగూచీ సుమారు అర మీటరు ఎత్తుకు ఎగిరిపడ్డాడు. తను తిరిగి కళ్లు తెరిచినప్పుడు చుట్టూ అంధకారం అలుముకుని ఉంది. హఠాత్తుగా అతడికి తన ఎడమ వైపున, ఎడమ చేతి దగ్గర భరించలేనంత వేడిగా అనిపించింది. వాంతి చేసుకోవాలనిపిస్తోంది. కళ్లు తిరుగుతున్నాయి. స్పృహ తప్పుతోంది. అప్పుడే అతడికి కొంత దూరంలో ఒక చెట్టు కనిపించింది. దాని ఆకులన్నీ పూర్తిగా రాలిపోయి ఉన్నాయి. ఆ చెట్టు వరకూ వెళ్లడానికి అతడు తన బలమంతా ఉపయోగించాడు. ఎలాగోలా అక్కడికి చేరుకుని దాని మొదలు దగ్గర కూచున్నాడు. అప్పటికే అతడి గొంతు పూర్తిగా ఎండిపోయింది. దాహంతో తపించి పోతున్నాడు.

## బతికి బయటపడినా





హిరోషిమా తూర్పు ప్రాంతంలో ఒక రైలు నగరం వైపు వస్తోంది. సైనికులు హఠాత్తుగా వెళ్తున్న ఆ రైలును ఆపేశారు. లోపల ఉన్న వాళ్లందర్నీ కిందకు దించేసి వెళ్లిపొమ్మన్నారు. డబ్బాలను ఇంజన్ నుంచి వేరు చేసి, అక్కడే ఆపేశారు. కానీ ఇంజన్ మాత్రం ముందుకెళ్లిపోయింది. కానీ అది ఎంతో దూరం వెళ్లలేకపోయింది. ఎందుకంటే కాలినడకన వెళ్లే వారితో ఆ రైల్వే లైన్ అంతా నిండిపోయి ఉంది.వారిలో కొంతమంది ముఖం నుంచి చర్మం ఊడిపోయింది. కొంతమంది చేతులు విరిగిపోయి శరీరానికి వేలాడుతున్నాయి. కొంతమంది చాలా నెమ్మదిగా నడుస్తున్నారు. వాళ్లందరి నోటి నుంచి ఒకే మాట వస్తోంది. 'నీళ్లు.. నీళ్లు కావాలి.'

## నేను చనిపోతానా.?




అణుబాంబు విస్ఫోటనంతో ఏర్పడిన మేఘాల వల్ల సుమారు 11 గంటలకు హీరోషిమాలో భారీ వర్షం కురవడం మొదలైంది. ఆ వర్షం నల్లగా పడుతోంది. దానిలో దుమ్ము, ధూళి, విస్ఫోటనంతో ఉత్పన్నమైన రేడియో ధార్మిక లక్షణాలు ఉన్నాయి. నిజానికి, ఆ వర్షం చిక్కగా ఉన్న నల్లటి రంగులా ఉంది. గ్రీజులా ఉన్న ఆ వర్షంతో గోడలపై, బట్టలపై మరకలు పడ్డాయి. అక్కడ ఆకులు లేని చెట్టు కింద కూచున్న యామాగూచీ మాత్రం రేడియో యాక్టివ్ వర్షంలో తడవకుండా ఉండగలిగాడు. కాస్త దూరంలోనే ఒక గుంత కనిపించిండంతో అక్కడికి పాక్కుంటూ వెళ్లాడు. అక్కడ ఒక మహిళ ఉంది. ఆమె బట్టలన్నీ కాలిపోయాయి. చర్మం కూడా కమిలి ఎర్రగా అయిపోయింది. ఆమె లేవాలని ప్రయత్నించింది. కానీ పడిపోయింది. లేవలేని స్థితిలో 'సాయం చేయండి, సాయం చేయండి' అంటోంది. యామాగూచీని చూడగానే గొంతు తెచ్చుకున్న ఆమె 'నేను చనిపోబోతున్నానా' అని అడిగింది. అప్పుడే అక్కడకు ఇద్దరు విద్యార్థులు వచ్చారు. వాళ్లకేం కాలేదు. వాళ్లు యామాగూచీతో 'మీరు బాగా కాలిపోయినట్టు కనిపిస్తున్నారు' అన్నారు. యామాగూచీ తన ముఖాన్ని మెల్లగా తడుముకున్నాడు. చర్మం ఊడి చేతికి వస్తున్నట్టు అనిపిస్తోంది. నల్లగా అయిపోయిన తన చేతులు అంతకంతకూ వాచిపోతున్నాయి. ఆ విద్యార్థులు యామాగూచీని తీసుకుని క్లినిక్ చేరారు. అక్కడ కాలిపోయిన శవాలు ఉన్నాయి. కొంతమంది చేతులు కాస్త కదులుతున్నాయి. కానీ ఎక్కువ మంది శరీరాలు ఎలాంటి చలనం లేకుండా ఉన్నాయి. అక్కడ ఒక కంపొండర్ యామాగూచీ ముఖంపై తెల్లటి క్రీమ్ రాశాడు. చేతికి కట్టు కట్టాడు. అక్కడ రెండు బిస్కెట్లు, కొన్ని నీళ్లు ఇచ్చారు. బిస్కెట్ కొరకగానే అతడు వాంతి చేసుకున్నాడు.

## హిరోషిమా విధ్వంసం చూసిన మొదటి విలేఖరి



స్థానిక విలేకరి 37 ఏళ్ల సాతోషీ నాకామురా ఆరోజు హీరోషిమాకు కాస్త దూరంలో ఉన్న తన స్నేహితుడి ఇంటికి వెళ్లడం వల్ల ప్రమాదం తప్పించుకున్నారు. హీరోషిమాపై అణుబాంబు పడినప్పుడు, ఆ ప్రభావంతో ఆయన నేలమీద పడ్డారు. తన ముఖానికి పగిలిన అద్దాలు గుచ్చుకున్నాయి. తర్వాత నాకామురా తన సైకిల్ తీసుకుని హీరోషిమా వైపు బయల్దేరారు. నాకామురా హీరోషిమా విధ్వంసాన్ని చూసిన తొలి విలేకరి అయ్యారు. ఆయన డోమీ వార్తా ఏజెన్సీకి ఒకాయామా ఆఫీసు నుంచి మొదటి వార్త డిక్టేట్ చేశారు. '8 గంటల 16 నిమిషాలకు శత్రువులు రెండు విమానాల్లో హీరోషిమాపై ఒక ప్రత్యేక బాంబు వేశారు. హీరోషిమా మొత్తం నాశనం అయిపోయింది. సుమారు లక్షా 70 వేల మంది చనిపోయారు' అని చెప్పారు. ఈ వార్త విన్న డోమీ బ్యూరో చీఫ్, నాకామురాతో అది నిజం కాదేమో అన్నారు. ఒక్క బాంబు వల్ల హీరోషిమాలో అంత మంది చనిపోతారా? నీ రిపోర్టులో మృతుల సంఖ్య మార్చాలని చెప్పారు. ఎందుకంటే సైన్యం దాన్ని అంగీకరించడానికి సిద్ధంగా లేదు. దాంతో కోపం వచ్చిన నాకమూరా టెలిఫోన్లోనే 'సైనికులు మూరు?లు' అని గట్టిగా అరిచాడు.

## మూడు రోజుల తర్వాత నాగసాకి మీద పడిన 'ఫ్యాట్ మ్యాన్'



1945 ఆగస్టు 9 మధ్యాహ్నం. జపాన్‌లోని మరో నగరం నాగసాకిలో బీ-29 బాంబర్లు రెండో ఆటం బాంబు జారవిడిచాయి. అది కిందకు చేరడానికి 43 సెకన్లు పట్టింది. బాంబు విస్ఫోటనంతో కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ ధ్వంసమైపోయింది. ఉష్ణ కిరణాలు మనుషుల శరీరంలోని ప్రతి నీటిబొట్టునూ ఆవిరి చేశాయి. క్షణంలోనే చాలా మంది చనిపోయారు, జంతువులు మాడిపోయాయి. పేలుడు తీవ్రతకు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇళ్ల అద్దాలు కూడా ముక్కలైపోయాయి. విస్ఫోటనంతో ఎగసిన వెలుగు కొన్ని సెకన్లే ఉన్నా, దానివల్ల ఏర్పడిన వేడి చర్మంపై థర్డ్ డిగ్రీ బర్న్స్ వచ్చేలా కాల్చేసింది. బాంబు పడిన ప్రాంతానికి 500 మీటర్ల దూరంలో షిరోయామా ప్రైమరీ స్కూల్లో కాంక్రీట్ స్తంభాలు తప్ప వేరే ఏం మిగల్లేదు. అక్కడే నిలబడ్డ చియోకో ఇగాషిరా భయంకరమైన పేలుడు శబ్దాన్ని విన్నాడు. అప్పుడు తన వీపు నుంచి కొంత భాగం ఎగిరిపోయినట్టు అతడికి అనిపించింది. ఇగాషిరా వెంటనే కూతురికి తన శరీరాన్ని అడ్డుపెట్టి కవర్ చేశాడు. ఆ సమయంలో ఆమె తలపై వెంట్రుకలన్నీ నిక్కబొడుచుకున్నాయి. కనుబొమల్లో ఒక్క వెంట్రుక కూడా మిగల్లేదు. ఇగాషిరా సాయం కోసం అరవాలని ప్రయత్నించాడు. కానీ తన నోటి నుంచి మాట రాలేదు.

## క్షణంలో నాగాసాకి నేలమట్టం



బాంబు పడిన కేంద్రానికి కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ వేడికి ఆవిరైపోయింది. అన్నీ కాలి బూడిదైపోయాయి. మైక్రో సెకను లోపలే నాగాసాకీ జైలులోని మూడు భవనాలు నేలమట్టం అయ్యాయి. జైల్లో ఉన్న ఒక్కరు కూడా బతకలేదు. రూట్ నంబర్ 206లో కరెంటుతో నడిచే ట్రామ్ నామరూపాలు లేకుండా పోయింది. నాగసాకీ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో డాక్టర్ తకాషీ నగాయీ తన తరగతిలో ప్రాక్టీస్ చేయించడం కోసం కొన్ని ఎక్స్ రే ఫిల్ములు వెతుకుతున్నారు. అప్పుడే అతడికి చూపు పోగొట్టేంత వెలుగు కనిపించింది. ఆ పేలుడు తీవ్రతతో కిటికీ అద్దాలు పగిలి గది లోపలికొచ్చి పడ్డాయి. ఆ కిటికీల నుంచి గాలి వేగంగా లోపలికొచ్చింది. డాక్టర్ తకాషీ గాల్లో ఎగిరి పడ్డారు. ఆయన ముఖంపై కుడివైపు కోసుకుపోయింది. ముఖమంతా వేడిగా ఉన్న రక్తం కారుతోంది. అంతగా గాయపడ్డా తనకు ఎలాంటి నొప్పీ లేకపోవడం ఆయనకు ఆశ్చర్యం కలిగించింది.

## ఒకటిన్నర కిలోమీటర్ దూరం వరకూ



ఆస్పత్రి బయట ఏ వస్తువూ గుర్తించేలా లేదు. అక్కడే ఉన్న సునియో తోమీతా కింద పడిన తన స్నేహితుడు కామోతోను తన భుజాలపై ఎత్తుకోడానికి ప్రయత్నించాడు. కానీ అతడి చేతులకు స్నేహితుడి మాంసం మాత్రమే వచ్చింది. కామోతో మళ్లీ కింద పడిపోయాడు. చనిపోతున్న వారికి, చనిపోయిన వారికి నోటి నుంచి రక్తం వచ్చింది. తోమీతా వాళ్ల మధ్యకు వెళ్లి నీళ్లు అందించాడు. వారికి ఏం కాదని చెప్పే ప్రయత్నం చేశాడు. కానీ కాసేపటికి అతడు, ప్రొఫెసర్ సికీ మాత్రమే ప్రాణాలతో మిగిలారు. ఆయన చుట్టూ సుమారు 20 శవాలు పడున్నాయి. ఎక్కడ చూసినా మంటలు చెలరేగుతున్నాయి. విస్ఫోటనం జరిగిన స్థలం నుంచి సుమారు ఒకటిన్నర కిలోమీటరు దూరంలో ఉన్న ఒక టార్పెడో ఫ్యాక్టరీలో మిత్సుయీ తకీనో కూడా స్పృహతప్పి నేలపై పడిపోయింది. ఆమెకు స్పృహ వచ్చినపుడు చుట్టూ జనాల అరుపులు, కేకలు వినిపిస్తున్నాయి. ఆమె పైనంతా శిథిలాలు పడున్నాయి. ఆమె కష్టంగా తన కుడి చేతిని తప్పించగలిగింది, కానీ కింద నేలపై ఆమెకు తడిగా ఏదో తగిలింది. తడిమి చూసినపుడు, నేలపై తన రక్తమే ఉందని, తను రక్తపు మడుగులో ఉన్నానని ఆమెకు తెలిసింది.

**( క్రేక్ కోలీ పుస్తకం 'నాగాసాకీ', జేమ్స్ డెల్‌గా ర్డో పుస్తకం 'న్యూక్లియర్ డాన్', చికాసావు మోరాసామీ పుస్తకం 'ద వైట్ స్కై ఇన్ హిరోషిమా' ఆధారంగా )**

# నేడు కావాల్సింది ఆచరణాత్మక భాషా విధానం

## -హెచ్ సి యు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలుగు భాష అభివృద్ధి,అది చదువుకునే వారికి ఉపాధి అవకాశాలు రావాలంటే ఆచరణాత్మక భాషా విధానం కావాలని, సమాజంలో వాస్తవాన్ని పాఠ్యాంశాల భోధనలన్నీ ఆచరణాత్మకంగా ప్రభుత్వాలు అమలు చేయాలని హెచ్ సి యు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలుగు మహా కాంగ్రెస్ సభలలో తెలుగు శాఖల అధ్యక్షులు సమావేశంలో పాల్గొని 'వర్తమాన తెలుగు భాషా సాహిత్యాల గమనం, గమ్యం' అనే అంశంపై మాట్లాడారు. ఈ సమావేశానికి ఉస్మానియా తెలుగు విశ్వ విద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య చింతకింద కాశ్మీర్ అధ్యక్షత వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న నూతన విద్యా విధానం (2020) ప్రకారం మాతృభాషలకు అత్యధిక ప్రాధాన్యాన్ని ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆచరణలో సంస్కృతం ఇంటర్మీడియట్ తో పాటు డిగ్రీలో కూడా కంపల్సరీ అవుతున్న స్థితి కనిపిస్తుందని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. తెలుగు సిలబస్ రూపకల్పనలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించుకోవాలని, అలా చేయడానికి విశ్వవిద్యాలయాల కేంద్రంగా స్వయంప్రతిపత్తిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఆచార్య దార్ల సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందే తెలుగువారి భాష, సాహిత్యం,సంస్కృతి, చరిత్రలను దృష్టిలో పెట్టుకొని 'తెలుగు డయాస్పోరా సాహిత్యం'అనే పాఠ్యాంశాన్ని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ రూపొందించి, అమలు చేస్తున్నారని ఈ సందర్భంగా ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మాతృభాషల అమలుకోసం వివిధ అధికారిక సంఘాలు ఉన్నప్పటికీ, వాటికి కొన్ని పరిమితుల నేపథ్యంలో తెలుగు కాంగ్రెస్ సమావేశాలు జరగాలనీ,దాన్ని ప్రతి ఏడాదీ నిర్వహించుకోవడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవాలని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు సూచించారు. తెలుగు భాష పూర్తిస్థాయిలో అమలు కావడానికి, పరిశోధనలు జరగడానికి పారిభాషిక నిఘంటువులు, నిఘంటువులు, మిశ్రమం భాషా నిఘంటువులు రూపొందించుకున్నప్పుడే ఆలోచనకు ఆచరణతోడవుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో దేశ వ్యాప్తంగా ఉన్న తెలుగు శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి ఆచార్య గంపా వెంకటరామయ్య, ఆలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం నుండి ఆచార్య పఠాన్ కాశీమ్ ఖాన్, తెలుగు విశ్వవిద్యాలయం నుండి ఆచార్య రెడ్డి శ్యామల, తెలంగాణ విశ్వవిద్యాలయం నుండి ఆచార్య పి.కనకయ్య, ఆచార్య లావణ్య, యోగివేమన విశ్వవిద్యాలయం నుండి ఆచార్య పార్వతి, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నుంచి ఆచార్య సుభాషిణి, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నుండి ఆచార్య రజని, పాలమూరు విశ్వవిద్యాలయం నుండి ఆచార్య సుధారాణి, ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం నుండి డా.గరికిపాటి గురజాడ తదితరులు పాల్గొన్నారు.




## మేడారం జాతరలో భక్తులకు బైక్ అంబులెన్స్ సేవలు : మంత్రి సీతక్క



మేడారం(ప్రశ్న న్యూస్ )గిరిజన మ్యూజియం లో బైక్ అంబులెన్స్ లను మంత్రి అనసూయ సీతక్క , హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా, హెల్త్ కమిషనర్ ఆర్ వి కర్ణన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ప్రత్యేక అధికారులు ఎస్. కృష్ణ ఆదిత్య, రాధిక గుప్త, ప్రతిమ సింగ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భగా మంత్రి మాట్లాడుతూ మేడారం జాతర లో భక్తుల రద్దీ పెరుగుతుందని ఆపద సమయంలో భక్తులకు సేవలు అందిచనికి నూతనంగా బైక్ అంబులెన్స్ లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. జాతరలో 40 బైక్ అంబులెన్స్ లు ఏర్పాటు చేశాం అని ఇందులో 21 రకాల వస్తువుల కిట్ ద్వారా భక్తులు వైద్యం అందించడం జరుగుతుంది అని తెలిపారు. ముఖ్యంగా రద్దీ ఉండే ప్రాంతాలలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఇబ్బందులూ పడకుండా సమన్వయం తో దేవతల దర్శనం చేసుకోవాలని ఆపద సమయంలో సేవలు అందించే అంబులెన్స్ కి దారి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, జిల్లా వైద్య అధికారి ఆలెం అప్పయ్య ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కరువు మండలాలకు అదనంగా 50 రోజుల పని దినాలు...

**కర్నూలు , ఫిబ్రవరి,16 :** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ లతో వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల మీద సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శుక్రవారం సాయంకాలం విజయవాడ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లా కలెక్టర్లతో మరియు జాయింట్ కలెక్టర్ ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల స్కీం లో ఇంటి పట్టాలను వెంటనే రిజిస్ట్రేషన్ చేయించే విధంగా చర్యలు చేపట్టాలని ,మిస్సింగ్ అసైన్డ్ లాండ్స్ , డాటెడ్ లాండ్స్ పై సరైన చర్యలు తీసుకొని వాటిని ఫ్రీహోల్డ్ చేయవలసిందిగా , ఫేస్ -3 సర్వేలో స్టోన్ ప్లాంటేషన్ పనులు త్వరగా పూర్తి చేయించాలని చీఫ్ సెక్రటరీ కలెక్టర్లను ఆదేశించారు.మహాత్మా గాంధీ ఉపాధి హామీ క్రింద అన్ని జిల్లాలు 100 రోజుల పని దినాల ను సద్వినియోగం చేసుకోవాలని , ప్రకటించబడిన కరువు మండలాలకు 50 రోజుల పని దినాలు అదనంగా కేటాయించడం జరిగిందని వాటిని కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన చీఫ్ సెక్రటరీ గారిని కర్నూలు జిల్లాలో మిగిలిపోయిన మండలము లను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ కు ఆరోగ్య శాఖ, వాలంటీర్లు , గ్రామ సచివాల సిబ్బంది సమన్వయంగా స్పాట్ టెస్టింగ్ లు జిల్లా మొత్తం చేయాలని , అవుట్ పేషంట్ల టోకెన్లు సంఖ్యను పెంచాలని , ఆరోగ్యశ్రీ , ఆయుష్మాన్ భారత్ కార్డుల వితరణ త్వరగా పూర్తి చేయాలని ,జగనన్న ఆరోగ్య సురక్ష లో రెఫర్ చేయబడ్డ రోగులకు దారి ఖర్చుల నిమిత్తం 500 రూపాయలు ఇస్తున్న విషయం ప్రజలకు తెలియజెప్ప వలసిందిగాను, వాహనాల ద్వారా ప్రజలను ఆస్పత్రులకు తరలించి వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని , రెఫర్ చేయబడ్డ వారికి కంటి ఆపరేషన్లు వెంటనే చేయించాలని , కంటి అద్దాలు కూడా పంపిణీ చేయాలని కలెక్టర్లను ఆదేశించినారు. మార్చి నెల 3 వ తారీఖున పల్స్ పోలియో నిర్వహించడానికి కావలసిన ఏర్పాట్లు వెంటనే చేసుకోవాలని కలెక్టర్లకు సూచనలు ఇచ్చారు. జగనన్న ఆరోగ్య సురక్ష లో భాగంగా గుండె , మూత్రపిండాలు మొదలగు దీర్ఘవ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం చే మందులు ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఈ విషయం అందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. రీ సర్వే , ల్యాండ్ అక్విజిషన్ తదితర కార్యక్రమాల మీద కూడా ప్రధాన కార్యదర్శి సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు. వీసీ లో కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి డిఆర్ఓ మధుసూదన్ రావు , సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, డ్వామా పీడీ అమర్నాథ్ రెడ్డి, డి ఎం హెచ్ ఓ రామ గిడ్డయ్య , ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు , డి ఎల్ డి ఓ ,సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ శోభాయాత్రను విజయవంతం చేయండి : సిడి చవాన్




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)ఈనెల 19న ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శోభా యాత్ర నిర్వహిస్తున్నట్లు శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ చైర్మన్ సిడి చవాన్ తెలిపారు. శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 19 తేదీన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ నుండి రాంనగర్, ముషీరాబాద్ , కవాడిగూడ , ట్యాంక్ బండ్, సెక్రటేరియట్, ఖైరతాబాద్, సోమాజిగూడ పంజాగుట్ట, అమీర్పేట , ఎర్రగడ్డ మీదుగా సనత్‌నగర్ వరకు భారీ శోభాయాత్ర ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శోభ యాత్రలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ,రాజ్యసభ సభ్యుడు డా. లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే రామచంద్ర రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ శోభ యాత్రలో శివాజీ భక్తులు, హిందు బంధువులు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సభ్యులు బాలకృష్ణ, దిలీప్ గానాటే , రమేష్, అనంతలష్మి, సంగమేశ్వర్, సునీల్, బాబా పాండురంగ , ఉమా చవాన్ పాల్గొన్నారు.

## కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు



నూగురు వెంకటాపురం (ప్రశ్న న్యూస్ )తెలంగాణ రాష్ట్రం సాధించి పదేళ్లలో అభివృద్ధి పథంలో నిలబెట్టిన కారుణజన్ముడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ పుట్టినరోజు సందర్భంగా ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా సీనియర్ నాయకులు వేల్పూర్ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా కేక్ కట్ చేయించి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ జిల్లా నాయకులు గూడవర్తి నరసింహమూర్తి, మండల అధ్యక్షులు గంప రాంబాబు, ప్రధాన కార్యదర్శి పిల్లారసెట్టి మురళి, అధికార ప్రతినిధి దర్ర దామోదర్ సీనియర్ ఉద్యమ నాయకులు చిడేం రవికుమార్ శ్రీనివాస్,చిటేం రవి ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్ శాంతమూర్తి యాదవ్ బొల్లె శంకర్రావు మాజీ సర్పంచ్లు నారాయణమ్మ సమ్మయ్య అచ్చ నాగేశ్వరరావు శ్రీను నెహ్రూ మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి మాజీ అధ్యక్షురాలు జానకమ్మ కృపావతి తదితరులు పాల్గొన్నారు.

## గౌరిసదన్‌లో ఇద్దరు సూసైడ్

**శ్రీశైలం** శ్రీశైల దేవస్థానం పరిధిలోని గౌరీ సదాన్లో ఇద్దరు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శ్రీశైలం సిఐ ప్రసాద్ రావు తెలిపిన వివరాల మేరకు హైదరాబాద్కు చెందిన మల్లేష్,సరిత ఇరువురు శ్రీశైలం వచ్చి గౌరీ సదన్ లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. దుర్వాసన రావడంతో వారు తీసుకున్న రూమ్ విండో తొలగించి చూడగా ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు దర్యాప్తు చేసి వెల్లడిస్తామన్నారు.

## గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యత్వ నమోదు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జిల్లా ఖజానా కార్యాలయం హైదరాబాద్ జిల్లా నందు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా ఉపసంచాలకులు వసుంధరకి, సుధీర్ బాబు హైదరాబాద్ జిల్లా ట్రెజరీ అధ్యక్షుడు వారి స్టాఫ్ కి సభ్యత్వ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి గెజిటెడ్ యూనియన్ మద్దతుకు తెలంగాణ నాన్ గెజిటెడ్ యూనియన్ హైదరాబాద్ జిల్లా నాయకులు శంకర్, రకేహ్, భరిణి ఇతరులు పాల్గొని మద్దతు తెలియజేశారు.




## బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ టీ.రూప హైదరాబాద్ వాసి, హయత్ నగర్ మండలం బాటసింగారం (గ్రామం) గ్రామ పంచాయతీ వద్ద గల సర్వే నెంబరు 144 , ప్లాట్ నంబర్ 232 , అడ్మిజరింగ్ 200 చదరపు గజాలు, డాక్యుమెంట్ నెంబర్ 1267 /1998 కొనుగోలు చేసేందుకు తుటిక విజయకుమారి, గుట్టి అరుణకుమారి తండ్రి పేరు కీశే కోట మల్లయ్య, నివాసం రామవరప్పాడు విజయవాడ రూరల్ ఇంటి నెం. 2-71, పిన్ కోడ్ : 521108 వారితో విక్రయ ఒప్పందం కుదుర్చుకున్నారు.
ప్రస్తుతం ఈ ఆస్తి కీ.శే కుమ్మర భాగ్యలక్ష్మి, అతని భర్త కీశే కుమ్మర కోట మల్లయ్య పేరిట ఉంది. ఇందుకుగాను ముందస్తు చెల్లింపులు (భయానాగా) కొంత మొత్తం డబ్బులను కూడా చెల్లించారు. కావున ఇతరులు ఎవరైనా వ్యక్తి/ వ్యక్తులకు పైన తెలిపిన ఆస్తికి సంబంధించిన ఏదైనా సమస్యలు, క్లైమ్, హక్కు, ప్రయోజనం, టైటిల్ లేదా ఇతర ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా ఆక్షేపన ఉన్నా ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుంచి ఏడు రోజులలోగా క్లైమ్ కు మద్దతుగా సంబంధిత అన్ని ఆస్తి పత్రాలు (డాక్యుమెంట్స్)తో దిగువ సంతక దారుడ్ని సంప్రదించవచ్చును.
పైన తెలిపిన సమయంలోగా ఆక్షేపణ ఏదైనా అందనట్లయితే మీ నుంచి నా క్లైంట్ రూప రిజిస్ట్రేషన్ లాంచనాలతో ముందుకు సాగుతారు. అనంతరం ఎట్టిపరిస్థితుల్లోనూ క్లైమ్ లేదా ఆక్షేపణ ఏది కూడా అంగీకరించబడదు.

**ఇట్లు**
**మొత్కూరి వనజ**
**న్యాయవాదిజి**
**చిరునామా : ఇంటి నెం. 3-6-285,**
**ప్రగతి నగర్, ఎల్బీ నగర్ , హైదరాబాద్**
**ఫోన్ : 9440494131.**

## నంద్యాల ఎంఎల్యే అవినీతిని బయటపెట్టిన వైసిపి రెబల్ నేత గోకుల్ కృష్ణా రెడ్డి..

**నంద్యాల** స్థానిక నంద్యాల పట్టణం లో అధికారాన్ని అడ్డంపెట్టుకొని అధికార పార్టీ ఎంఎల్యే చేస్తున్న వినీతిని ఆపార్టీకి చెందిన రెబల్ నేత, వైసిపి జెడ్పిటిసి సభ్యుడు గోపవరం గోకుల్ కృష్ణా రెడ్డి స్థానిక ఎంఎల్యే శిల్ప రవి చంద్ర కిషోర్ రెడ్డి, మాజీ మంత్రి శిల్ప మోహన్ రెడ్డి మున్సిపాలిటి వేదికగా చేస్తున్న అవినీతిని బయట పెట్టారు. శనివారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక ఎంఎల్యే అవినీతి చిట్టాను గోకుల్ కృష్ణ రెడ్డి మీడియాకు వివరించారు. నంద్యాల మున్సిపాలిటీలో ఎంఎల్యే తన ఇంటి పని మనిషి అయిన ప్రసాద్ ను మున్సిపల్ కాంట్రాక్ట్ ఉద్యోగిగా నియమించి... అతన్ని ఎంఎల్యే తన సొంత పనులకు, ఇంటి పనులకు వినియోగించుకుంటూ మున్సిపాలిటీ ద్వార జీతం తీసుకుంటున్నాడని గోకుల్ కృష్ణా రెడ్డి ఆరోపించారు.

ఇందుకు సంభందించిన వివరాలను ఎంఎల్యే ఇంట్లో పని చేస్తున్న ప్రసాద్ ఐరిష్ ద్వారా మున్సిపల్ కార్యాలయం వద్ద హాజరు వేస్తున్న ఫోటోను ఆయన మీడియాకు చూపించారు. గత కొన్నేళ్ళుగా నంద్యాల మున్సిపాలిటీ శిల్ప కుటుంబ కబంధహస్తాల్లో చిక్కుకుందని గోకుల్ కృష్ణా రెడ్డి ఆరోపించారు. ఇదే విధంగా నంద్యాల మున్సిపాలిటీలో చాలామంది శిల్ప సన్నిహితులు,.. మున్సిపల్ ఉద్యోగులుగా చలామణి అవుతున్నారని ఆయన ఆరోపించారు. మరి కొంతమంది వివరాలను సాక్ష్యతో ఎంఎల్యే మున్సిపాలిటి ద్వార చేస్తున్న అవినీతిని బయటపెడుతామని గోకుల్ కృష్ణా రెడ్డి స్పష్టం చేశారు.

నంద్యాల మున్సిపాలిటీలో ఓ వార్డ్ కౌన్సిలర్ భర్త నిజాముద్దీన్ అడ్డదారిలో ఉద్యోగిగా కొనసాగుతున్నట్టు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న విషయాన్ని గోకుల్ కృష్ణా రెడ్డి చెప్పారు. నంద్యాల ప్రాంత ప్రజలు తమ కష్టాన్ని, పన్నుల రూపంలో డబ్బు చెల్లిస్తుంటే... ఎంఎల్యే .. ఆయన అనుచరులు అడ్డదారిలో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని గోకుల్ కృష్ణా రెడ్డి ఆరోపించారు. నంద్యాల మున్సిపాలిటిలో పెద్ద ఎత్తున అవినీతి జరుగున్న,, పట్టించుకోకుండా... మారో వైపు ఇదికదా? అబివృద్ధి అంటూ ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పుడు బయటకు వస్తున్న అవినీతిని చూస్తుంటే... ఇది కాదా? అవినీతి అని నంద్యాల ప్రజలు నవ్వుకున్తున్నారని ఆయన విమర్శించారు. మరోవైపు, మున్సిపల్ స్థలాలు కబ్జాకు గురువుతున్న ఎంఎల్యే ఏమాత్రం పట్టించోకోవడం లేదంటే... నంద్యాల పరిధిలో జరుగుతున్నఅవినీతి, భూ కబ్జాల వెనుక ఎంఎల్యే, మాజీ మంత్రి హస్తం ఉంటుదని తాము భావిస్తున్నట్టు గోకుల్ కృష్ణా రెడ్డి ఆరోపించారు. ఎవడబ్బ సొమ్మని నంద్యాల ప్రజలు పన్ను రూపంలో చెల్లించిన డబ్బును తమ ఇంటి మనుషులకు, అనుచరులకు ఎలా పంచిపెడతారని గోకుల్ కృష్ణా రెడ్డి, స్టానిక ఎంఎల్యే శిల్ప రవి చంద్ర కిషోర్ రెడ్డి, మాజీ మంత్రి శిల్ప మోహన్ రెడ్డిని ప్రశ్నించారు. నంద్యాల మున్సిపాలిటిలో జరుగుతున్న అవినీతి పై తాను యెంత వరకైనా వెళ్ళడానికి సిద్దమని గోకుల్ రెడ్డి స్పష్టం చేశారు.

## రేవంతన్న ఫలితాలు ప్రకటించి ఆదుకోండి

### - పి.టి.ఓ, అగ్నిమాపక శాఖ డ్రైవర్స్ అభ్యర్థుల వినతి



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) పోలీసు రవాణా సంస్థ (పి.టి.ఓ) డ్రైవర్లు, అగ్నిమాపక శాఖలో ఫైర్ డ్రైవర్ల నియామకాల కోసం జరిగిన పరీక్ష ఫలితాలు వెల్లడించి తమను ఆదుకోవాలని పీ.టి.ఓ, అగ్నిమాపక శాఖ డ్రైవర్స్ అభ్యర్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. రెండు సంవత్సరాల క్రితం వెలువడిన కానిస్టేబుల్ నోటిఫికేషన్ లో భాగంగా నియామకం జరగాల్సి ఉండగా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో శ్రమించి పరీక్షలు రాసి ఒక్క సంవత్సర కాలం నుండి ఫలితాల కొరకు వేచి చూస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం ఫలితాలు ప్రకటించకుండా తచ్చారం చేసింది అని అభ్యర్థులు వాపోయారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని భావించామని అన్నారు. ఈ విషయమై పోలీసు ఉన్నతాధికారులకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయంలో సైతం వినతి పత్రం అందించామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మానవతా దృక్పథంతో తమ ఫలితాలను ప్రకటించి ప్రస్తుతం నియామకమైన కానిస్టేబుల్ తో పాటు తమకు ట్రైనింగ్ కు అవకాశం ఇవ్వాలని కోరారు.

# విచ్చలవిడిగా మైనింగ్ వల్ల చీమకుర్తి కారు మంచి మేజర్ కాలువకు పగుళ్లు

**- రికార్డ్స్ పరిశీలించిన వినియోగదారుల మండలి**

**- ఇల్లీగల్ మైనింగ్‌పై ఆయా సంస్థలపై లోకాయుక్త లో ఫిర్యాదు**



**ఒంగోలు :** ఒంగోలు జిల్లా చీమకుర్తి నగర పంచాయతీ వ్యవసాయ భూములు, నీటిపారుదల కాలువలు పరిసరాలలో విచ్చలవిడిగా మైనింగ్, క్వారీల తవ్వకాల వల్ల – చీమకుర్తి కారు మంచి మేజర్ కాలువకు పగుళ్లు, రహదారి ధ్వంసం పై స్థానికుల ఫిర్యాదు మేరకు, వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి, ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు పిడతల రమేష్ రెడ్డి, ప్రకాశం జిల్లా అధ్యక్షుడు దూదేకుల బాదుల్లా లు ఒంగోలు మైనింగ్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో చీమకుర్తి మైనింగ్ సంస్థల అనుమతుల రికార్డు లను, సమాచార హక్కు చట్టం 2005 పరిధిలో " రికార్డుల పరిశీలన" చేయడం జరిగింది. చీమకుర్తి లోని రెండు పెద్ద మైనింగ్ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా మరియు పక్కనే నీటి కాలువ ధ్వంసానికి కారణమైన మైనింగ్ నిర్వహిస్తున్న క్రమంలో లైసెన్స్ లను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. అయితే ఇల్లీగల్ మైనింగ్ నిర్వహించినందుకు జరిమానా వివరాలు ప్రకటించలేదు. ఇంకా మిగతా మైనింగ్, క్వారీల వివరాలు అందిన పిదప వినియోగదారుల మండలి ఆయా సంస్థలపై లోకాయుక్త లో ఫిర్యాదు చేయనున్నది. అలాగే చీమకుర్తి నుండి ఒంగోలు వెళ్లే స్టేట్ హైవే రోడ్డు కు కేవలం అయిదు మీటర్ల దూరంలో లోనే మైనింగ్ జరుగుతున్న మైనింగ్ సంస్థలు, క్వారీల ప్రదేశాలను నేడు వినియోగదారుల జాతీయ కమిటీ సభ్యులు పరిశీలించారు.

# ఆలయాల అభివృద్ధి పనులకు రు. 85 లక్షల నిధులు మంజూరు.

**- నిధుల మంజూరుపై నియోజక వర్గ ప్రజల హర్షం**



**జగిత్యాల :** జగిత్యాల నియోజక వర్గంలోని వివిధ గ్రామాల్లోని పలు ఆలయాల అభివృద్ధి పనుల నిర్మాణం కోసం ప్రజల విన్నపం మేరకు ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి రు. 85 లక్షలు మంజూరు చేసినట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి వెల్లడించారు. జగిత్యాల నియోజక వర్గంలోని వివిధ ఆలయాల అభివృద్ధి పనులకు మంజూరు చేసిన నిధులు జగిత్యాల కోదండ రామాలయం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రు. 10 లక్షలు, కిచేన్ స్టోర్ రూం నిర్మాణం కోసం రు. 10 లక్షలు, జగిత్యాల పట్టణంలోని ఎడ్ల అంగడి సమీపంలోని రామాలయం ప్రహరీ నిర్మాణానికి రు. 10 లక్షలు, లక్ష్మీపూర్ లోని రామాలయం ప్రహరీ నిర్మాణం కోసం రు. 5 లక్షలు, కన్నపూర్ ఎల్లమ్మ దేవాలయం ప్రహరీ నిర్మాణానికి రు. 5 లక్షలు, పొరండ్ల గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం ప్రహరీ కోసం రు. 5 లక్షలు, లింగం పేటలోని శివాలయం ప్రహరీ నిర్మాణానికి రు. 5 లక్షలు, జగిత్యాల పట్టణంలోని గాయత్రి టెంపుల్ ప్రహరి కోసం రు. 5 లక్షలు, దగ్గులమ్మ ఆలయం సమీపంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రు. 10 లక్షలు, ఉప్పరి పేటలోని హనుమాన్ ఆలయం ప్రహరీకి రు. 5 లక్షలు, తాటిపల్లి లోని సురభి గోశాల ప్రహరీ నిర్మాణం కోసం రు. 10 లక్షలు, బీర్ పూర్ మండలం కోల్వాయి లోని ఎల్లమ్మ ఆలయ ప్రహరీ కి రు. 5 లక్షలు ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి మంజూరు చేసినట్లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. నియోజక వర్గంలోని ఆలయాల అభివృద్ధి పనుల నిర్మాణం కోసం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రు. 85 లక్షలు మంజూరు చేయడం పై నియోజక వర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేయడం తోపాటు, నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# గంజాయి ముటా గుట్టు రట్టు చేసిన గొల్లపల్లి పోలీసులు

**- నిందితుల వివరాలు వెల్లడించిన డిఎస్పీ రఘు చందర్**



**జగిత్యాల** గంజాయి తరలిస్తున్న ముఠాను జగిత్యాల జిల్లా గొల్లపల్లి పోలీసులు పెట్టుకున్నారని జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ తెలిపారు. జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రిత్ సింగ్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లలో గంజాయి నిర్మూలనకు జగిత్యాల డి ఎస్పీ రఘు చందర్ ఆద్వర్యంలో, ధర్మపురి సీ ఐ రామ్ నరసింహా రెడ్డి , గొల్లపల్లి ఎస్సై చిత్ర సతీష్ సిబ్బందితో ప్రత్యేక టీం లు ఏర్పాటు చేసి గంజాయి తరలిస్తున్న నిందితులను పోలీసులు పట్టుకున్నారని శనివారం పోలీసులు తెలిపారు. జగిత్యాల డిఎస్పీ ెలిపిన వివరాల ప్రకారం గత రెండు సంవత్సరాల నుండి నిందితులు మారంపెల్లి లక్ష్మణ్ , దొమ్మటి కార్తీక్ గంజాయి తాగుటకు బానిస అయ్యారని ఖర్చులకు డబ్బులు లేకపోవడంవలన, గంజాయి ఎక్కడైన తక్కువ ధరకు కొని, ఇక్కడకు తీసుకవచ్చి తాగే అంత తాగి మిగిలిన గంజాయి ఎక్కువ ధరకు అమ్మితే పైసలు ఎక్కువ వస్తయని దాని తోటి వారి ఖర్చులు తీర్చుకుంటు, జల్సాలు చేయవచ్చని నిందితులు నిర్ణయించుకున్నారు. గంజాయి ఎక్కడ దొరుకుతుందని తెలుసుకోగ వారి స్నేహితుడు పెగడపెల్లి కి చెందినా అజయ్ ఒడిస్సా రాష్ట్రాములో నూకరాజు అనే వ్యక్తి వద్ద గంజాయి తక్కువ ధరకు దొరుకుతుందని, అతని వద్ద గంజాయి తీసుకొని వస్తే మనం వాడుకుని మిగిలింది ఎక్కువ ధరకు అమ్ముకున్దామని అజయ్ చెప్పి, నూకరాజు యొక్క అడ్రస్స్ ఇచ్చారని డిఎస్పీ తెలిపారు., నిందితులు పల్సర్ బైక్ ఒడిస్సా లో నూకరాజును కలువగా, నూకరాజు గంజాయి 13.24 కిలోలు, చరాస్ 40 గ్రాముల అట్టి వాటిని బ్యాగులో వేసుకొని, అక్కడే పడుకొని బైక్ మీద భద్రాచలం, కరీంనగర్ మీదుగా అబ్బాపూర్ కి వస్తుండగా సాయంత్రం చిల్వకోడూర్ టీ జంక్షన్ వద్దకు రాగేనే నిందితులను పట్టుకొని నిందుతుల వద్ద నుండి 13.24 కిలోల గంజాయి, 40 గ్రామ్స్ చరాస్, రెండు సెల్ ఫోన్లు ,ఒక పల్సర్ బైక్ ని స్వాదీనపర్చుకున్నామని వివరించారు. స్వాదీన పరచుకున్న గంజాయి , చెరాస్ రూ. 2.65 లక్షల విలువ వుంటుందని డిఎస్పీ రఘు చందర్ తెలిపారు. పట్టుపడిన నిందితులు మారంపెల్లి లక్ష్మణ్, గ్రామం బాలపల్లి, జగిత్యాల రూరల్ మండలం కాగా 2. దొమ్మటి కార్తీక్ అబ్బాపూర్ గ్రామ0 మండలం గొల్లపల్లిలు పట్టుబడ్డారని మిగిలిన ఇద్దరు 3. అజయ్ పెగడపల్లి .4. నూకరాజు, ఒడిస్సాకు చెందిన ఇద్దరు పరారీలో ఉన్నారని తెలిపారు. నిందితులను పట్టుకొని గంజాయి 13.282 కిలోలను సీజ్ చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన జిల్లా నోడల్ ఆఫీసర్, ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు గారు, ధర్మపురి సి ఐ రాం నరసింహా రెడ్డి ,గొల్లపల్లి ఎస్సై చిర్ర.సతీష్, సిబ్బంది జె.వేణు, హలీం,లక్ష్మణ్, రమేష్, వేణు , సి డి ఆర్ వింగ్ సిబ్బందిని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రిత్ సింగ్ అభినందించారు.

## ఉద్యోగులకు చెల్లించాల్సిన

# బకాయిలను వెంటనే చెల్లించాలి

**- ఆంధ్ర ప్రదేశ్‌లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన**



**అమరావతి :** ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను రాష్ట ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్ర ప్రదేశ్‌లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు రాష్ట్రవ్యాప్తంగా శనివారం ఆందోళన నిర్వహించారు. గుంటూరులో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో ఏపీ జేఏసీ చైర్మన్ బండి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ 12వ పీఆర్సీ (ఖఖీఅ) , ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఉద్యోగులకు న్యాయంగా రావాల్సిన బకాయిలే ప్రభుత్వాన్ని అడుగుతున్నామని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క డీఏ ఇచ్చిన దాఖలాలు లేవని ఆరోపించారు. ఉద్యోగులకు రావాల్సిన 26వేల కోట్ల రూపాయలను ఇవ్వడం లేదని మండిపడ్డారు. జీతాలను సకాలంలో ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులపాలు చేస్తుందని అన్నారు. గత్యంతరం లేని పరిస్థితిల్లో ఉద్యోగులు ఆందోళన చేపడుతున్నారని ఆయన వెల్లడించారు.

# ఏ క్షణమైనా ఎన్నికల షెడ్యూల్

**- ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా**




ఫిబ్రవరి 28.... లేదా మార్చి మొదటి వారంలో సార్వత్రిక ఎన్నికలకు ఎన్నికల షెడ్యూల్ ఏ క్షణమైనా రావొచ్చని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధి కారి ముకేష్ కుమార్ మీనా వెల్లడించారు. ఆయన రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లతో ఈ రోజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. కేంద్ర ఎన్నికల సంఘం ఏ క్షణమైనా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉందని అన్ని జిల్లాల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే అధి కారులు, సిబ్బందికి ఎన్నికలలో పనిచేసే శిక్షణ పూర్తి చేయాలని కలెక్టర్లకు ముకేష్‌కుమార్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కోరారు.

# మున్సిపల్ కమిషనర్ సారు వీధి కుక్కలు,దోమల మీద దృష్టి పెట్టండి





**నంద్యాల :** నంద్యాలకు నూతనంగా వచ్చిన కమిషనర్ సార్ పట్టణంలో వీధి కుక్కలు సహిర విహారం చేస్తున్నవి దోమల వల్ల పట్టణ ప్రజలు అంటు రోగాల బారిన పడుచున్నారు కనుక వాటిపై దృష్టి పెట్టాలని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఏ సురేష్ సిపిఐ నాయకులు ఎం హబీబ్ బేగ్ హుస్సేన్ సా తెలిపారు. అనంతరం పై నాయకులు మాట్లాడుతూ పట్టణంలో పిల్లలను వీధి కుక్కలు విచక్షణారహితంగా కరవడం జరుగుతుంది వాటిని కట్టడి చేయడంలో మున్సిపల్ అధికారులు ఘోరంగా విఫలం కావడం జరుగుతుంది అదేవిధంగా పట్టణంలో దోమలు విపరీతంగా వృద్ధి చెంది పట్టణ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నవి అవి కుట్టడం వలన అంటు రోగాల బారిన పడుతున్నారు సమ్మేరియాల లో కూలినాలి చేసుకుంటున్న వారు వారికి వచ్చే కొద్దిపాటి డబ్బులు ఆసుపత్రులకు తగలేస్తున్నారు కనుక కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ వీటిపై దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించి పట్టణ ప్రజలను కాపాడాలని అన్నారు లేనియెడల పట్టణ ప్రజలు మున్సిపాలిటీకి పన్నులు కట్టడానికి ఎనకంజ తొక్కుతారని అన్నారు.

# రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు

**- మంత్రాలయం నియోజకవర్గం తెదేపా బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి**

**ఎమ్మిగనూరు** ఎమ్మిగనూరు రాజధాని ఫైల్స్ సినిమా తో జగన్ రెడ్డి కి వెన్నులో వణుకు పుట్టిందని ఈ సినిమా చూసి ముఖ్యమంత్రి బయపడడం ఇదే తొలిసారి అని ఈ సినిమా రైతులు బతుకు చిత్రం అని దానిని అడ్డుకొనేందుకు ఈ వైసిపి ప్రభుత్వం నీచస్థితి కి దిగజారింది అని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు వారు మాట్లాడుతూ ఈ సినిమా ద్వారా ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని వైసిపి ప్రభుత్వం కోర్టుకు వెళ్లింది 34 వేల రైతులు త్యాగాలు వాస్తు రూపంగా నిలిచింది ఈ అమరావతి రైతులు ఉసురు పోసుకున్నాడు ఈ జగన్. రాష్ట్రం కోసం రాష్ట్ర ప్రజల కోసం తీసిన ఈ సినిమాను ప్రభుత్వం అడ్డుకోవడం దారుణమని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు ఐదు కోట్ల ఆంధ్రుల కలలు కన్న రాజధానిని తుగ్లక్ సీఎం జగన్ మూడు రాజధానుల పేరుతో ప్రజలను మోసం చేశాడని ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు వేయించుకొని మరోసారి మోసం చేయాలని చూస్తున్నాడని కానీ ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి తాడేపల్లి తలుపులు మూసుకుపోయాయని రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంది మళ్ళీ రాజధాని అమరావతి అని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు మూడు రాజధానులు అని ఎక్కడ కూడా అభివృద్ధి చేయలేదని వాళ్లు సంపాదించుకోవడం తప్ప వైసిపి మంత్రులు గాని ఎమ్మెల్యేలే గాని రాజధాని కోసం ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఏ ప్రాంతం కూడా అభివృద్ధి చెందలేదని అన్ని మాటలు చెప్పడం తప్ప చేసింది ఏమీ లేదు అని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాలు

**నల్గొండ :** నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగాయి. శనివారం తెల్లవారుజామున లక్షలాది మంది భక్తుల సమక్షంలో కన్నుల పండుగగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, పుష్ప దంపతులు ఈ కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగాయి. శనివారం తెల్లవారుజామున లక్షలాది మంది భక్తుల సమక్షంలో కన్నుల పండుగగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, పుష్ప దంపతులు ఈ కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. ఈ ఉత్సవాలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు పాడి పంటలతో సంతోషంగా ఉండాలని, కరోనా లాంటి మహమ్మారి మళ్లీ ఎప్పుడూ రాకుండా ఆరోగ్యంగా ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు చెప్పారు. చెర్వుగట్టుకు రెండో ఘాట్ రోడ్డు నిర్మిస్తామని, భక్తులు నిద్రించేందుకు మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు

# చెప్పాం...చేసి చూపిస్తాం...

**హైదరాబాద్ :** మేము మాట ఇచ్చాము ఆ మాట ప్రకారం నిర్ణయం తీసుకున్నాం అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కులగణననీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు అందరికీ ధన్యవాదాలు.. మేము ఎవరికి వ్యతిరేకం కాదు.. అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన చెప్పారు. బడుగు బలహీన వర్గాలు సామాజిక, రాజకీయ, ఉద్యోగాల్లో ఎదగాలని మా ప్రభుత్వ ఆకాంక్ష.. మాజీ బీసీ వెల్ఫేర్ మినిస్టర్ నిన్న బిల్లు ప్రవేశపెట్టిన సమయంలో అనేక సార్లు సభను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరించారు.. ఆ మాజీ మంత్రి తీర్మానంపై అనుమానం వ్యక్తం చేయడం శోచనీయం అని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆ మాజీ మంత్రికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే 10 సంవత్సరాల్లో మీ గొంతు ఎందుకు మాట్లాడలేకపోయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సకల జనుల సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదు? మీరు ఎప్పుడైనా మీ పార్టీ ఇంటర్నల్ మీటింగ్ లో అడిగారా?.. నిన్న సలహాలు సూచనలు ఇవ్వమంటే.. ఎంత సేపు విమర్శలు చేసే ఆలోచనతో పోతున్నారు.. అనుమానాలు పక్కన పెట్టి ఇప్పటికే కుల గణన జరిపిన అయా రాష్ట్రాల నుంచి తెలుసుకోవాలి అని ఆయన చెప్పుకొచ్చారు. జనగణన సర్వే 100 శాతం ప్రయోజనం జరిగే విధంగా ముందుకు పోతాం.. నిధుల కొరత లేదు.. ఎలాంటి అనుమానం అవసరం లేదు.. మురళీధర్ రావు కమిషన్ లో విద్యార్థి దశగా ఉన్నప్పటి నుండే దీనిపై ఉద్యమించాం.. పార్లమెంట్ లో బిల్లు ఆమోదం పొందే వరకు మేము ఉన్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇక, కులగణన 1931లో చేసిన తరువాత 2011లో మన్మోహన్ సింగ్ నాయకత్వంలో జరిగింది అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. ఆ తరువాత ఇప్పుడే కుల గణన జరుగుతుంది.. భవిష్యత్ లో ఫిబ్రవరి 16 మరో చారిత్రాత్మక ఘట్టం.. మా పార్టీ నాయకత్వం అన్ని రకాలుగా సహకరించారు.. మేధావులు ఎవరైనా సలహాలు సూచనలు చెప్పాలి.. ఇది కాంగ్రెస్ పార్టీ నిర్ణయం అమలు చేసి తీరుతాం.. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు అమలు చేశాం.. ఇది కూడా నా డిపార్ట్మెంట్ పరిధిలో కులగణన తీర్మానాన్ని ప్రవేశపెట్టాం అని ఆయన చెప్పారు. బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామని.. ఎంబీసీ కోసం గత ప్రభుత్వం వెయ్యి కోట్లు ఇచ్చి రూపాయి కూడా విడుదల చేయలేదు.. మున్నూరు కాపు, ముదిరాజ్, యాదవ్, పద్మశాలిలకి ప్రత్యేక సంస్థ ఉండడానికి కృషి చేస్తాం.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒక్కోటి చేస్తామన్నారు. సర్కార్ వచ్చి 70 రోజులు కాలేదు.. ఎవరు ఆందోళన చెందవద్దు.. సకల జనుల సర్వే రిపోర్ట్ సభ ముందుంచాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# దారుణంగా.. వీధి కుక్కలను చంపేసి...

**మహబూబ్ నగర్ :** కారులో వచ్చి.. గ్రామంలో అమానుషం సృష్టించారు. వీధుల్లో కనిపించిన ఏ కుక్కను వదలకుండా తుపాకీ గుండ్ల వర్షం కురిపించారు దుండగులు. గ్రామస్థుల వివరాల ప్రకారం.. మహబూబ్ నగర్ జిల్లాలోని అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామంలో దారుణం జరిగింది. అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు వీధికుక్కలపై విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. రాత్రి సుమారు2 గం.ల తర్వాత ఒక్కసారిగా గ్రామంలో తుపాకి కాల్చిన శబ్దం, వీధికుక్కల అరుపులు భయందోళనకు గురిచేశాయి. గుర్తుతెలియన వ్యక్తులు గ్రామంలోకి చోరబడి కనిపించిన వీధికుక్కలపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. తుపాకీ చప్పుల్లకు గ్రామంలో ఏం జరుగుతుందోనని ప్రజలు ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రాలేదు. తీర ఉదయం లేచి చూసేసరికి వీధికుక్కలపై యుద్ధం జరిగినట్లుగా గ్రామంలో పరిస్థితి కనిపించింది. మొత్తం 30కుక్కలపై కాల్పులు జరుపగా సుమారు 21కుక్కలు మరణించాయి. మరికొన్నింటికి తీవ్రంగా గాయాలు అయ్యాయిఅర్ధరాత్రి 2 గంటల సమయం దాటిన తర్వాత ఈ ఘటన జరిగిందని గ్రామస్థులు చెబుతున్నారు. స్విఫ్ట్ కారులో గ్రామంలోకి ఎంట్రీ ఇచ్చిన దుండగులు కనిపించిన ఏ కుక్కను వదలకుండా తుపాకీతో కాల్పులకు తెగబడ్డారు. గల్లీ గల్లీ తిరుగుతూ ఒక్కో కుక్కను వెంబడించి మరి హతమార్చారు దుండగులు. స్థానికుల సమాచారంతో పోలీసులు గ్రామానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. కేవలం కుక్కలను టార్గెట్ చేసుకొని ఈ దారుణానికి ఒడిగట్టారని తేల్చారు. క్లూస్ టీం, వెటర్నీరి డాక్టర్లు మరణించిన కుక్కలను పరిశీలించారు. కుక్కల శరీరాల్లో బుల్లెట్లు ఉన్నట్లు గుర్తించారు. కాల్పులకు సంబంధించిన ఆధారాలను పోలీసులు సేకరించారు. వీధికుక్కలపై అమానవీయ దాడి ఘటన మహబూబ్ నగర్ జిల్లాల్లో సంచలనం సృష్టిస్తోంది. అసలు కాల్పులు జరిపిన వ్యక్తులు ఎవరూ? కుక్కలను ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారు అన్న అంశంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గ్రామంలో ఎక్కడా సీసీ కెమెరాలు లేకపోవడంతో నిందితులు ఎవరన్నది అంతుచిక్కడం లేదు. నాటు తుపాకీని ఉపయోగించినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే కాల్పులకు పాల్పడింది నార్త్ కు చెందిన దొంగల ముఠానా ఇంకా ఎవరైనా ఉంటారా అన్న కోణంలోనూ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు

**- మంత్రాలయం నియోజకవర్గం తెదేపా బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి**

**ఎమ్మిగనూరు** ఎమ్మిగనూరు రాజధాని ఫైల్స్ సినిమా తో జగన్ రెడ్డి కి వెన్నులో వణుకు పుట్టిందని ఈ సినిమా చూసి ముఖ్యమంత్రి బయపడడం ఇదే తొలిసారి అని ఈ సినిమా రైతులు బతుకు చిత్రం అని దానిని అడ్డుకొనేందుకు ఈ వైసిపి ప్రభుత్వం నీచస్థితి కి దిగజారింది అని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు వారు మాట్లాడుతూ ఈ సినిమా ద్వారా ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని వైసిపి ప్రభుత్వం కోర్టుకు వెళ్లింది 34 వేల రైతులు త్యాగాలు వాస్తు రూపంగా నిలిచింది ఈ అమరావతి రైతులు ఉసురు పోసుకున్నాడు ఈ జగన్. రాష్ట్రం కోసం రాష్ట్ర ప్రజల కోసం తీసిన ఈ సినిమాను ప్రభుత్వం అడ్డుకోవడం దారుణమని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు ఐదు కోట్ల ఆంధ్రుల కలలు కన్న రాజధానిని తుగ్లక్ సీఎం జగన్ మూడు రాజధానుల పేరుతో ప్రజలను మోసం చేశాడని ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు వేయించుకొని మరోసారి మోసం చేయాలని చూస్తున్నాడని కానీ ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి తాడేపల్లి తలుపులు మూసుకుపోయాయని రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంది మళ్ళీ రాజధాని అమరావతి అని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు మూడు రాజధానులు అని ఎక్కడ కూడా అభివృద్ధి చేయలేదని వాళ్లు సంపాదించుకోవడం తప్ప వైసిపి మంత్రులు గాని ఎమ్మెల్యేలే గాని రాజధాని కోసం ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఏ ప్రాంతం కూడా అభివృద్ధి చెందలేదని అన్ని మాటలు చెప్పడం తప్ప చేసింది ఏమీ లేదు అని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగుల సమస్యలను

# తక్షణం పరిష్కారించాలి

**విజయవాడ** ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల సమస్యలను తక్షణం పరిష్కరించాలని... లేనిపక్షంలో మెరుపు సమ్మెకు దిగుతామని ఏపీ జేఏసీ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోరుతూ ఏపీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం కలెక్టరేట్ ధర్నా చౌక్ నందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న వెంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదాశీన వైఖరి అవలంభిస్తోందని మండిపడ్డారు. తమ సమస్యలపై రాష్ట్ర నాయకత్వంతో చర్చలు నిర్వహించి సానుకూలంగా స్పందించాలన్నారు. లేనిపక్షంలో త్వరలో జరిగే ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో చూపిస్తామన్నారు.

# ఇన్సాట్ 3డీఎస్ శాటిలైట్ సక్సెస్

బెంగుళూరు (ప్రశ్న న్యూస్) మరో కీలకమైన ప్రయోగాన్ని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ-ఇస్రో విజయవంతంగా నింగిలోకి పంపించింది. ముందుగా నిర్ణయించిన ప్రకారం శనివారం సాయంత్రం 5.35 గంటలకు ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్-షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి ఈ ప్రయోగాన్ని చేపట్టారు. జీఎస్ఎల్వీ-ఎఫ్14 వాహకనౌక ఇన్సాట్ 3డీఎస్ అనే ఉపగ్రహాన్ని సక్సెస్‌ఫుల్‌గా అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. 27.30 గంటలపాటు కొనసాగిన కౌంట్ డౌన్ తర్వాత.. నిప్పులు చిమ్ముకుంటూ జీఎస్ఎల్వీ ఎఫ్14 నింగిలోకి దూసుకెళ్లింది. శుక్రవారం మధ్యాహ్నం 2.05 గంటలకు జీఎస్ఎల్వీ-ఎఫ్14 కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. 2275 కిలోల బరువు ఉన్న ఇన్సాట్-3డీఎస్ శాటిలైట్‌ను జీఎస్ఎల్‌వీ ఎఫ్14 వాహకనౌక నిర్ణీత కక్ష్యలో ప్రవేశ పెట్టనుంది. ప్రకృతి విపత్తులను ముందుగానే గుర్తించి వాటికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని భూమికి పంపించేందుకు ఈ ఇన్సాట్-3డీఎస్ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపించింది. ఈ ఇన్సాట్-3డీఎస్ ప్రయోగం ఇస్రోకు 97 వ ప్రయోగం కావడం గమనార్హం. భూమి నుంచి 3,67,866 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న జియో స్టేషనరీ కక్ష్యలో ఈ ఇన్సాట్-3డీఎస్ శాటిలైట్‌ను జీఎస్ఎల్వీ-ఎఫ్14 విజయవంతంగా ప్రవేశపెట్టింది. ఆ తర్వాత ఇన్సాట్ 3డీఎస్ ఉపగ్రహం రాకెట్ నుంచి విడిపోయి అంతరిక్షంలోని భూకక్ష్యలోకి చేరింది.ఇన్సాట్ సిరీస్‌లో ఇప్పటివరకూ ఇస్రో పంపించిన 23 శాటిలైట్లలో కొన్నింటి జీవితకాలం అయిపోయింది. ఈ క్రమంలోనే తాజాగా నింగిలోకి పంపించిన ఇన్సాట్ 3 డీఎస్ ఉపగ్రహం చాలా శక్తివంతమైందని ఇస్రో తెలిపింది. ఇది 6 ఛానెల్ ఇమేజర్, 19 ఛానెల్ సౌండర్స్, మెట్రోలాజికల్ పేలోడ్స్, కమ్యూనికేషన్ పేలోడ్స్‌లను కలిగి ఉందని పేర్కొంది. ఇవి వాతావరణాన్ని అంచనా వేయడం, భూమి, సముద్ర వాతావరణాన్ని అధ్యయనం చేసి రానున్న ప్రకృతి విపత్తుల్ని ముందుగా అంచనా వేసి సంకేతాలు పంపిస్తుందని వెల్లడించింది. ఇక జీఎస్ఎల్‌వి సిరీస్‌లో ఇది 16వ ప్రయోగం కావడం గమనార్హం.ఇప్పుడు ప్రయోగించిన ఇన్సాట్ 3 డీఎస్ ఉపగ్రహాన్ని మెట్రోలాజికల్ అండ్ డిజాస్టర్ వార్నింగ్ శాటిలైట్‌గా పిలుస్తున్నారు. కేంద్ర ఎర్త్ సైన్సెస్ ఈ ప్రయోగం ఖర్చును భరిస్తోంది. ఇప్పటికే జియో స్టేషనరీ కక్ష్యలో పనిచేస్తున్న ఇన్సాట్-3డీ, ఇన్సాట్-3డీఆర్ ఉపగ్రహాలతో కలిసి ఈ ఇన్సాట్-3డీఎస్ పనిచేయనుంది.

# బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తుల ముచ్చట్లు

కాదు బీఆర్ఎస్, బీజేపీకి కూడా విషమ పరీక్షే. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగినట్లుగా విడివిడిగా పోటీ చేస్తే కాంగ్రెస్ పార్టీకి అడ్వాంటేజ్ ఉంటుంది. కలిసి పోటీ చేస్తే మాత్రం సీన్ మారిపోతుంది. సర్వే సంస్థలు తమ ఫలితాలను వారికోసారి ప్రకటించడం ప్రారంభించాయి. ఈ సర్వేల్లో నిజాయితీ ఎంత అనేది పక్కన పెడితే కొంత విశ్వసనీయత సంపాదించుకున్న సంస్థల్లో సీ ఓటర్ ఒకటి. తాజాగా ఈ సంస్థ ఓ సర్వేను ప్రకటించింది. తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీజేపీకి మూడు లోపు, బీఆర్ఎస్‌కు కూడా మూడు లోపు సీట్లు వస్తాయని కాంగ్రెస్‌కు పది ప్లస్ వస్తాయని సీ ఓటర్ సంస్థ వెల్లడించింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితానే తీసుకుని విశ్లేషణ చేస్తే ఇదే రిజల్ట్ వస్తుంది. ఇందులో పెద్ద విషయం ఏమీ లేదు కానీ ఇక్కడ అసలు ట్విస్ట్ ఉంది. అదేమిటంటే బీఆర్ఎస్, బీజేపీకి కలిసి పోటీ చేస్తే పద్నాలుగు సీట్లు వచ్చేలా స్వీప్ చేస్తారని సీఓటర్ సంస్థ చీఫ్ స్పష్టం చేశారు. ఇప్పుడీ విషయం హాట్ టాపిక్ అవుతోంది. లోక్ సభ ఎన్నికల విషయంలో బీజేపీ చిన్న నిర్లక్ష్యానికి కూడా చాన్సివ్వడం లేదు. అన్ని రాష్ట్రాల్లోనూ గట్టి పట్టుతో ప్రయత్నిస్తోంది. తెలంగాణలో ఇప్పుడు కాంగ్రెస్ కు అడ్వాంటేజ్ ఉంది. అయితే మూడు పార్టీలు విడివిడిగా పోటీ చేస్తే అధికార పార్టీ అడ్వాంటేజ్ కొత్త మోజు అన్నీ కలిసి కాంగ్రెస్ కు లాభిస్తుంది. అందుకే బీఆర్ఎస్, బీజేపీకలయికపైచర్చప్రారంభమయింది.గత రెండు నెలలుగా ఈ చర్చ అంతర్గతంగా జరుగుతోంది

## గతంలో ఎన్డీఏలో చేరేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం

ఇప్పుడు బీజేపీని బీఆర్ఎస్ ఏమీ అనడం లేదు. గతంలో అయోధ్య రామమందిరంపై కూడా విమర్శలు చేసిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు పొగిడారు కూడా. కవిత మరింత ముందుకు వెళ్లి కాంగ్రెస్ పార్టీని హిందూత్వ వ్యతిరేక శక్తిగా అభివర్ణిస్తున్నారు. పనిలో పనిగా ఇండియా కూటమిపై మండిపడుతున్నారు. గతంలో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ బీజేపీతో కలిసేందుకు ప్రయత్నించారని స్వయంగా ప్రధాని మోదీనే చెప్పారు. పార్టీని కాపాడుకోవాలంటే బీజేపీకి సన్నిహితం కాక తప్పదన్న భావన కేసీఆర్ గతంలోనే వ్యక్తం చేశారు. ఇప్పుడు అధికారం పోయింది. ఇప్పుడు బీజేపీ హైకమాండ్ నుంచి ప్రతిపాదన వస్తే ఖచ్చితంగా పొత్తు పెట్టుకోక తప్పదన్న అంచనాలు ఉన్నాయి.

## రెండు జాతీయ పార్టీలను తట్టుకుని పార్టీని కాపాడుకోవడం కష్టమని కేసీఆర్ భావిస్తున్నారా.?

ఇప్పుడు బీఆర్ఎస్‌కు పోటీగా రెండు జాతీయ పార్టీలు ఉన్నాయి. ఒకటి రాష్ట్రంలో అధికారంలో ఉంది. మరొకటి కేంద్రంలో అధికారంలో ఉంది. ఈ రెండు పార్టీలను కేసీఆర్ ఎదుర్కోవాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ గత అనుభవాల కారణంగా ఖచ్చితంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఆకర్షిస్తుంది. ఇక బీజేపీ గురించి చెప్పాల్సిన పని లేదు. ఎంత బలమైన పార్టీ అయినా రెండు జాతీయ పార్టీలతో పోరాడటం అంటే కేసీఆర్ కు బీఆర్ఎస్‌కు అంత తేలిక కాదు. ఎందుకంటే పదేళ్ల పాటు అధికారంలో ఉండటం వల్ల అనేక రకాల ఆరోపణల లగేజీ మోసుకు తిరగాల్సి వస్తోంది. సీఎంగా ఉండటం వల్ల ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత అరెస్టు కాకుండా తప్పించగలిగారని చెప్పుకున్నారు. కానీ ఇప్పుడు పవర్ పోయింది. ఇప్పుడు నిస్సహాయంగా చూస్తూ ఉండాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం చేసే విచారణల వల్ల మరింత టెన్షన్ ఎదుర్కోవాలి. అందుకే ఇప్పుడు ఏదో ఓ జాతీయ పార్టీతో కేసీఆర్ అవగాహనకు రావాల్సి ఉంటుంది. నిన్నామొన్నటిదాకా జాతీయ రాజకీయాల్లో బీఆర్ఎస్ కు రెండు చాయిస్ లు ఉన్నాయి. రెండు పార్టీల్లో దేనితోనైనా కలిసే అవకాశం ఉంది. కానీ ఇప్పుడు తెలంగాణలోకాంగ్రెస్ అధికారంలోకి రావడం వల్ల ఆ పార్టీతో కలిసే అవకాశం ఉండదు. అలా కలిస్తే నేరుగా బీజేపీ నోట్లో చిక్కినట్లే. ఇక మిగిలింది బీజేపీతో కలవడమే, అలా కలిస్తే పార్టీని కాపాడుకోగలరా అంటే తాత్కలికంగా అన్న సమాధానం వస్తుంది. బీజేపీతో పొత్తు పెట్టుకున్న మరు క్షణం బీఆర్ఎస్ సైజ్ తగ్గిపోతుంది. బీఆర్ఎస్ బలహీనపడిపోతుంది. మెల్లగా ఆ పార్టీ ప్రాధాన్యాన్ని కోల్పోతుంది. ఓ రకంగా బీజేపీనే మొత్తం లాగేస్తూ పోతుంది. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ ను బీజేపీ నిర్వీర్యం చేసినా ఆశ్చర్యం లేదు. ఎలా చూసినా బీఆర్ఎస్‌కు అత్యంత కఠినమైన పరిస్థితులు ఉన్నాయని అనుకోవచ్చు.

## కేసీఆర్ ముందు రెండే ఆప్షన్లు

కేసీఆర్ ఇప్పుడు రెండే ఆప్షన్లు ఉన్నాయని అందులో ఒకటి ఒంటరిగా రెండు జాతీయ పార్టీలతో ఫైట్ చేయడం రెండోది బీజేపీతో కలవడం. రెండు ఆప్షన్లు కూడా రెండు వైపులా పదునున్న కత్తిలాంటివే. కేసీఆర్‌కు ఇది అత్యంత గడ్డు పరిస్థితి. బీజేపీ పొత్తు పెట్టుకోవాలని హుకుం జారీ చేస్తే తిరస్కరించలేని నిస్సహాయ స్థితిలో ఇప్పుడు బీఆర్ఎస్ ఉంది. అయితే బీఆర్ఎస్ ను కాపాడుకోనడానికి కేసీఆర్ కు ఇక్కడ ఓ ఆప్షన్ ఉంది. తెలంగాణ ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుని పోటీ చేసిన తర్వాత ప్రభుత్వాన్ని మార్చేందుకు సహకరించాలని తెలంగాణలోనూ బీఆర్ఎస్, బీజేపీ కూటమి ఏర్పాటుకు సహకరించాలని కోరే అవకాశం ఉంది. ఈ ఒప్పందంతో కేసీఆర్ పొత్తు పెట్టుకుంటే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో ఏకపక్ష విజయం సాధిస్తే కాంగ్రెస్ ను ఇబ్బంది పెట్టవచ్చు. అయితే బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఎలాంటి సంప్రదింపులు జరుగుతున్నాయో స్పష్టత లేదు. కానీ ఏదో జరుగుతోందన్న చర్చ మాత్రం ప్రారంభమయింది. ఏం జరుగుతుందో వచ్చే పది రోజుల్లో స్పష్టత రావొచ్చు.

# లోక్‌సభ ఎన్నికలకు సర్వం సిద్ధం

పార్టీలన్నీ ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. ఈ క్రమంలోనే సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేసింది. లోక్‌సభతోపాటు కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తాజాగా స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే సార్వత్రిక ఎన్నికలపై కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పార్లమెంట్‌తోపాటు ఆయా రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా చేయాల్సిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఒడిశాలో పర్యటించిన సీఈసీ రాజీవ్ కుమార్ మీడియాతో సార్వత్రిక ఎన్నికల నిర్వహణ గురించి మాట్లాడారు.ఇక ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో 50 శాతం పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం ఉంటుందని వెల్లడించారు. 22,685 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. 300 పోలింగ్ స్టేషన్లు వికలాంగుల కోసం ఏర్పాటు చేసినట్లు రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే రాజీవ్ కుమార్ చెప్పిన మాటల ప్రకారం చూస్తూ వచ్చే నెలలోనే సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్లు అర్థం అవుతోంది. ఏప్రిల్‌లోపు మొత్తం ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి మే నెలలో ఫలితాలు ప్రకటించే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే అన్ని రాష్ట్రాల్లో పరిశీలన పూర్తైందని ఎన్నికల కోసం అధికారులను సిద్ధం చేశామని తెలిపారు. ఈవీఎంలు అన్నింటినీ తనిఖీ చేసి పోలింగ్ కోసం రెడీ చేసినట్లు వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికలతోపాటు కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని ఈ 2 ఎన్నికల నిర్వహణకు ఎలక్షన్ కమిషన్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఆయా రాష్ట్రాల్లో శాంతి భద్రత విషయంలోనూ కఠినంగా వ్యవహరిస్తామని తేల్చి చెప్పారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఇప్పటికే సమీక్షలు నిర్వహించి.. సూచనలు, సలహాలు ఇచ్చామని తెలిపారు.ఎన్నికల వేళ ఉండే డబ్బు ప్రభావాన్ని తగ్గించేందుకు నిరంతరం తనిఖీలు చేస్తున్నామని.. ప్రత్యేక సిబ్బందితో సోదాలు, దాడులు చేస్తున్నట్లు వివరించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దొరికిన డబ్బు చూస్తేనే ఏ స్థాయిలో తనిఖీలు చేపట్టామో అర్థం అవుతుందని తెలిపారు. ఇక దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికలతోపాటు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు నిర్వహించటానికి సర్వం సిద్ధం చేశామని షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్ విడుదల చేస్తామని పేర్కొన్నారు. అయితే ఏ ఏ తేదీల్లో ఎన్నికల షెడ్యూల్ ఉంటుంది అనే విషయాన్ని ఇప్పుడే చెప్పటం సాధ్యం కాదని సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు.

# తెలంగాణలో బీజేపీ డబుల్

చెప్పుకొచ్చారు. గతంలో తెలంగాణలో బీజేపీ ఒక శాసనసభ్యుడే ఉన్నాడని అప్పుడు బీజేపీకి ఓటు శాతం 7.1 శాతంగా ఉందన్నారు. అయితే, ఇప్పుడు అది రెట్టింపై 14 శాతానికి పెరిగి 8 మంది శాసనసభ్యులు గెలుపొందారని జేపీ నడ్డా పేర్కొన్నారు. తెలంగాణలో ఈసారి వదిలిపెట్టేది లేదన్నారు. తెలంగాణలో ఈసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకు సన్నద్ధమవుతున్నామన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వానికి ప్రజలు మద్దతివ్వడం వల్లనే అన్ని రాష్ట్రాల్లో ఇంతటి గొప్ప ఫలితాలు రావడానికి కారణమని జేపీ నడ్డా తెలిపారు. ఇక, క్షేత్రస్థాయిలో కార్యకర్తలంతా ఎంతో శ్రమించి బీజేపీకి ఓట్లు వచ్చేలా కృషి చేశారని, శ్రమించి పనిచేసిన కార్యకర్తలందరికీ అభినందనలు తెలిపారు. 2014లో కేవలం ఐదు రాష్ట్రాల్లో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పుడు 17 రాష్ట్రాల్లో పరిపాలన సాగిస్తోందన్నారు. గుజరాత్ రాష్ట్రంలో రెండు దశాబ్దాలకుపైగా బీజేపీ పాలిస్తోందన్నారు. బెంగాల్‌లోనూ సింగిల్ డిజిట్ నుంచి 77 సీట్లకు ఎదిగామన్నారు. దేశంలో మూడోసారి మోడీ నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని జేపీ నడ్డా ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల్లో ఐదేళ్లకోసారి ప్రభుత్వం మారేదని ఆ సంప్రదాయాన్ని కాదని ఉత్తరాఖండ్ ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్నారన్నారు. మనదేశ రాజకీయ స్థితిగతులను మోడీ మార్చివేశారన్నారు. గరీబ్, యువ, రైతు, మహిళా శక్తిని దృష్టిలో ఉంచుకుని మోడీ నాయకత్వంలో బీజేపీ ముందుకు సాగుతోందన్నారు.

# తెలంగాణకు కళంకం కాళేశ్వరం

ఆమోదించవచ్చు లేదా తిరస్కరించవచ్చు. గత ప్రభుత్వం గోదావరి ప్రాజెక్టులపై విశ్రాంత ఇంజినీర్లతో కమిటీ వేసింది. ఆ కమిటీ నివేదికను సభ ముందు ఉంచుతున్నాం. ఐదుగురు ఇంజినీర్ల కమిటీ ప్రాజెక్టులపై నివేదిక ఇచ్చింది. తుమ్మిడిహట్టి వద్ద కాకుండా మరోచోట ప్రాజెక్ట్ రీడిజైనింగ్ కు ఇక్కడే పునాది పడింది. గత ప్రభుత్వం జరిగిన తప్పులు అంగీకరించి తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పి ఉంటే బాగుండేది. కానీ చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు వాళ్లు ప్రయత్నిస్తూ మాపై ఎదురుదాడికి దిగుతున్నారు. వారి తప్పులు అంగీకరించి సలహాలు ఇస్తే కొంతమేరైనా తెలంగాణ సమాజం అభినందించేది. మంత్రి ఉత్తమ్ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నే తప్పుబడుతున్నారు. కేసీఆర్ , హరీష్ కలిసి రాష్ట్రానికి ఎంత ద్రోహం చేశారో వాళ్లు తెలుసుకోవాలి.' అని సీఎం వ్యాఖ్యానించారు.

## నివేదికను తొక్కి పెట్టారు

మహారాష్ట్ర, తెలంగాణ మధ్య 2012లో ఒప్పందం జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ప్రాణహిత - చేవెళ్ల నిర్మాణ అడ్డంకులు తొలగించేందుకు చర్చలు జరిగాయని అన్నారు. అంతర్రాష్ట్ర బోర్డు, స్టాండింగ్ కమిటీ, కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు జరిగిందని తెలిపారు. తెలంగాణ ఏర్పాటయ్యాక మహారాష్ట్ర, తెలంగాణ సీఎంలు చర్చించారని పేర్కొన్నారు. 'మేడిగడ్డ వద్ద ప్రాజెక్ట్ కట్టాలని నాటి సీఎం ఇంజినీర్లను ఆదేశించారు. తుమ్మిడిహట్టి దగ్గరే ప్రాజెక్టు నిర్మించాలని వారు నియమించిన ఇంజినీర్ల కమిటీ తెలిపింది. మేడిగడ్డ ద్వారా మిడ్ మానేరుకు 160 టీఎంసీలు ఎత్తిపోతల సరికాదని కమిటీ చెప్పింది. మేడిగడ్డ వద్ద నిర్మిస్తే నిరుపయోగమని ఐదుగురు ఇంజినీర్ల కమిటీ తేల్చింది. కానీ ఇంజినీర్లు ఇచ్చిన నివేదికను గత ప్రభుత్వం తొక్కిపెట్టింది. తెలంగాణ ఖజానాను కొల్లగొట్టేందుకు ఇంత దుర్మార్గానికి తెగబడ్డారు. కేసీఆర్, హరీష్ రావు కలిసి రాష్ట్రానికి ఎంత ద్రోహం చేశారో తెలుసుకోవాలి. ప్రాజెక్టులు పగిలిపోతుంటే క్షమాపణలు చెప్పకుండా ఇంకా వాదిస్తారా?' అంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. అంతకు ముందు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇది స్వతంత్ర్య భారతదేశంలోనే అతి పెద్ద కుంభకోణం అని ఆరోపించారు. కీలకమైన బ్యారేజ్ ఇలా నాణ్యత లోపంతో కుంగిపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. వందేళ్లు భద్రంగా ఉండాల్సిన కట్టడం మూడేళ్లకే కుప్పకూలిందన్నారు. గత ప్రభుత్వ అవినీతి వల్ల ప్రాజెక్టు కుప్పకూలిందన్నారు.

# వైసీపీలో ఆ అభ్యర్దులకు రిలీఫ్

దించుతున్నారు. కొందరు ఎమ్మెల్యేలను ఎంపీలుగా ఖరారు చేసారు. సామాజిక సమీకరణాలు.. గెలుపే ప్రామాణికంగా అభ్యర్దులను ప్రకటిస్తున్నారు.

## సీట్లు - లెక్కలు

ఇప్పటికే ప్రకటించిన నియోజకవర్గాల ఇంఛార్జ్ ల్లోనూ కొందరి మార్పులు తప్పవని చెబుతున్నారు. మంగళగిరిలో గంజి చిరంజీవి మార్పు అవసరమా కాదా అనే అంశం పైన పార్టీ లోతుగా అధ్యయనం చేస్తోంది. రేపల్లె నుంచి మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణకు తిరిగి సీటు ఇస్తారనే ప్రచారం సాగుతోంది.

ఇదే విధంగా మరో అయిదు నియోజకవర్గాల్లో మార్పులు అవసరమని చెబుతున్నారు. వీటి పైన తాజా సర్వే నివేదికల ఆధారంగా సీఎం జగన్ తుది నిర్ణయం తీసుకోనున్నారు. కర్నూలు, విజయనగరం, అనకాపల్లి ఎంపీల ఖరారు విషయంలో సీఎం జగన్ ఇప్పుడు విడుదల చేసే జాబితాలో ప్రకటించే అవకాశం ఉంది. ఒంగోలు, నెల్లూరులో మారుతున్న సమీకరణాల ఆధారంగా ఎంపీల ఖరారు విషయంలో జగన్ నిర్ణయం ఆసక్తి కరంగా మారుతోంది.

## ఛాన్స్ దక్కేదెవరికి

ఇక ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి పేరు ఖాయమని చెబుతున్నా ఇంకా ప్రకటించలేదు. నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి పేరు ఖాయం చేసినా తాజాగా ఆయన చంద్రబాబుతో భేటీ అయ్యారనే వార్తలు వచ్చాయి.

దీంతో, వేమిరెడ్డితో మంతనాలు చేస్తూనే ప్రత్యామ్యాయ అభ్యర్దుల పైన కసరత్తు చేస్తున్నారు. అవసరమైతే ఆదాల ప్రభాకర్ రెడ్డిని తిరిగి ఎంపీగా పోటీ చేయించే అంశాన్ని పరిశీలిస్తున్నారు. ప్రకటించని నియోజకవర్గాల్లో ఎలాంటి మార్పులు లేనట్లేనని పార్టీ నాయకత్వం స్పష్టం చేసింది. ఒక, ఒకటి రెండు రోజుల్లోనే అభ్యర్దుల కసరత్తు పూర్తి చేసి ఇక పూర్తి స్థాయిలో ప్రచారం ప్రారంభిచాలని ముఖ్యమంత్రి జగన్ ఆలోచనగా తెలుస్తోంది. దీంతో, మలి జాబితా పైన పార్టీలో ఉత్కంఠ కొనసాగుతోంది.

# నీటి ప్రాజెక్టులపై తెలంగాణ అసెంబ్లీలో శ్వేతపత్రం

చేసుకోవచ్చన్నారు.ఈ బ్యారెజ్ నిర్మాణానకి ముందు 18 వందల కోట్లకు టెండర్ పిలిచారని నిర్మాణానికి మాత్రం నాలుగు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలని తెలిపారు ఉత్తమ్‌కుమార్ రెడ్డి. రానురాను ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని పెంచుకుంటూ వెళ్లారని విమర్శించారు. ఈ సందర్భంగా నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథార్టీ ఇచ్చిన నివేదికను సభలో ఉంచారు. ఈ ప్రాజెక్టు పూర్తిగా నాసిరకంగా ఉందని సభ దృష్టికి తీసుకొచ్చారు. లోపాభూయిష్టంగా ఉన్న మేడిగడ్డ ప్రాజెక్టు పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ అక్టోబర్ నుంచి నేటి వరకు కేసీఆర్ స్పందించలేదని విమర్శించారు ఉత్తమ్. గత ప్రభుత్వ అవినీతి నిర్లక్ష్యం కారణంగా బ్యారేజ్ బాగా పాడైపోయిందన్నారు. గత పదేళ్లలో ఇరిగేషన్‌లో జరిగిన అవినీతి మరెక్కడా జరగలేదన్నారు. స్వతంత్ర్య భారత దేశంలో ఇప్పటి వరకు చూడలేదన్నారు. ఇలాంటి తప్పులు చేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని ఉత్తమ్ డిమాండ్ చేసారు.

## నేషల్ డ్యామ్ సేఫ్టీ అథార్టీ ఏం చెప్పింది

- ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్, ఆపరేషన్, నిర్వహణ పూర్తిగా నాసిరకం
- క్వాలిటీ కంట్రోల్ లేకపోవడంతో నిర్మాణంలో తప్పులు
- ప్రీమాన్‌సూన్, పోస్ట్ మాన్‌సూన్ టైంలో తనిఖీలు చేయలేదు
- అన్నారం, సుందిల్ల ప్రాజెక్టులు కూడా అదే తరహాలో నిర్మించారు. అందుకే ఆ ప్రాజెక్టుల్లో నీరు నింపొద్దుఒక్క మేడిగడ్డే కాదని అన్నారం బ్యారేజీ కూడా లోపాభూయిష్టంగా ఉందన్నారు ఉత్తమ్. అక్కడ కూడా లీకులు వస్తున్నాయని తెలిపారు. అందుకే ఆ బ్యారేజ్‌లో నీరు నింపొద్దని ఎన్‌డీఎస్‌ఏ సూచించినట్టు పేర్కొన్నవారు. ఉన్న నీటి కూడా తొలగించాలని హెచ్చరించినట్టు తెలిపారు.

# కేసీఆర్ పేరు చెడగొట్టాలనేది రేవంత్ రెడ్డి ముఖ్య ఉద్దేశ్యం

వచ్చారని ఆరోపించారు. కొన్ని ప్రాజెక్టులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పూర్తయినట్లు మంత్రులు చెప్పారని కానీ అందులో నిజం లేదన్నారు. మిడ్ మానేరు 2014లో తాను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే సమయానికి రూ.106 కోట్ల విలువైన పనులు మాత్రమే పూర్తయ్యాయని బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక రూ.775 కోట్లు ఖర్చు చేసి పూర్తి చేసిందన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ టెండర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి ఫిర్యాదు చేయలేదని చెబుతున్నారని కానీ అందులో నిజం లేదన్నారు. తాము కేంద్రానికి ఫిర్యాదు చేశామని ఆ లేఖలు కావాలంటే సభలో ప్రవేశపెడతామన్నారు.

# త్వరలో వైసీపీ భూస్థాపితం అని ప్రశ్నించారు.

## 52 రోజుల్లో టీడీపీ జనసేన ప్రభుత్వం

వైసీపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. మరో 52 రోజుల్లో టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఓటేస్తే ఏం జరుగుతుందో ఆలోచించి మరీ ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటం మా కోసం కాదు మీ పిల్లల భవిష్యత్ కోసం ఓటేసే ముందు ప్రతి విషయంపై మనసు పెట్టి ఆలోచించాలని సూచించారు. ఎన్నికల ముందే తమ విజయం ఖాయమైందని చంద్రబాబు స్పష్టం చేశారు. వైనాట్ పులివెందుల అనేదే తమ నినాదం అని పేర్కొన్నారు. జగన్ కు అభ్యర్థులు దొరక్క దిక్కుతోచని స్థితిలో పడ్డారని చంద్రబాబు ఎద్దేవా చేశారు. జగన్ రాజకీయాలను కలుషితం చేశారని విమర్శించారు. చిల్లర రాజకీయాలు వద్దు గౌరవప్రదమైన రాజకీయాలు చేయడం నేర్చుకో అని హితవు పలికారు.

## టీడీపీ నేతలపై వేధింపులు

పోలీసుల అండతో అక్రమ మైనింగ్ చేపడుతున్నారని ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్ పైనా కేసులు పెట్టారని చంద్రబాబు మండిపడ్డారు. వైసీపీ పాలనలో తాను, పవన్ కల్యాణ్ సహా అందరం బాధితులమేనని అన్నారు. దోపిడీకి అడ్డం వచ్చిన వారిపై కేసులు, వేధింపులు పెరిగాయని తెలిపారు. పోయే ప్రభుత్వాన్ని మోస్తే పోలీసులే మునిగిపోతారు. సభను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. నోటీసులో ఏం ఉందో చూడకుండా సభ ఆపాలని ఎస్పీ అంటారా అని ప్రశ్నించారు. మనం చట్ట ప్రకారం వెళ్తున్నాం అడ్డం వస్తే తొక్కుకుని పోతాం. జగన్‌ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఎన్నికలకు ముందే మన గెలుపు ఖాయమైంది. పర్చూరు నియోజకవర్గంలో గ్రానైట్ వ్యాపారులపై లు కేసులు పెట్టించి వేధించారు. మైనింగ్ అధికారులు వైసీపీ మూకలతో వెళ్లి వ్యాపారులను బెదిరించారు. అధికారం ఉందని ఆంబోతుల మాదిరిగా ఊరు మీద పడ్డారు. గొట్టిపాటి రవికుమార్‌కు రూ.3 వేల కోట్ల జరిమానా విధించారు.

## అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ

మాట్లాడితే జగన్ బటన్ నొక్కానని చెబుతున్నారు. అందుకే ఆర్టీసీ, విద్యుత్ ఛార్జీలు పెరిగాయి. చెత్త, నీరు, ఆస్తిపై పన్నులు పెంచారు. మద్యపాన నిషేధం, జాబ్ క్యాలెండర్‌పై జగన్ ఎందుకు బటన్ నొక్కలేదు. జగన్ పెట్టే ప్రతి స్కీమ్ వెనుక స్కామ్ ఉంటుంది. ఇలాంటి దోపిడీ ఎప్పుడూ చూడలేదని విమర్శించారు.అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తామని ప్రకటించారు

# విచ్చలవిడిగా మైనింగ్ వల్ల చీమకుర్తి కారు మంచి మేజర్ కాలువకు పగుళ్లు

**- రికార్డ్స్ పరిశీలించిన వినియోగదారుల మండలి**

**- ఇల్లీగల్ మైనింగ్‌పై ఆయా సంస్థలపై లోకాయుక్త లో ఫిర్యాదు**

**ఒంగోలు :** ఒంగోలు జిల్లా చీమకుర్తి నగర పంచాయతీ వ్యవసాయ భూములు, నీటిపారుదల కాలువలు పరిసరాలలో విచ్చలవిడిగా మైనింగ్, క్వారీల తవ్వకాల వల్ల - చీమకుర్తి కారు మంచి మేజర్ కాలువకు పగుళ్లు, రహదారి ధ్వంసం పై స్థానికుల ఫిర్యాదు మేరకు, వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి, ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు పిడతల రమేష్ రెడ్డి, ప్రకాశం జిల్లా అధ్యక్షుడు దూదేకుల బాదుల్లా లు ఒంగోలు మైనింగ్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో చీమకుర్తి మైనింగ్ సంస్థల అనుమతుల రికార్డు లను, సమాచార హక్కు చట్టం 2005 పరిధిలో " రికార్డుల పరిశీలన" చేయడం జరిగింది. చీమకుర్తి లోని రెండు పెద్ద మైనింగ్ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా మరియు పక్కనే నీటి కాలువ ధ్వంసానికి కారణమైన మైనింగ్ నిర్వహిస్తున్న క్రమంలో లైసెన్స్ లను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. అయితే ఇల్లీగల్ మైనింగ్ నిర్వహించినందుకు జరిమానా వివరాలు ప్రకటించలేదు.ఇంకా మిగతా మైనింగ్, క్వారీల వివరాలు అందిన పిదప వినియోగదారుల మండలి ఆయా సంస్థలపై లోకాయుక్త లో ఫిర్యాదు చేయనున్నది. అలాగే చీమకుర్తి నుండి ఒంగోలు వెళ్లే స్టేట్ హైవే రోడ్డు కు కేవలం అయిదు మీటర్ల దూరంలో లోనే మైనింగ్ జరుగుతున్న మైనింగ్ సంస్థలు, క్వారీల ప్రదేశాలను నేడు వినియోగదారుల జాతీయ కమిటీ సభ్యులు పరిశీలించారు.

# ఆలయాల అభివృద్ధి పనులకు రు. 85 లక్షల నిధులు మంజూరు.

**- నిధుల మంజూరుపై నియోజక వర్గ ప్రజల హర్షం**

**జగిత్యాల :** జగిత్యాల నియోజక వర్గంలోని వివిధ గ్రామాల్లోని పలు ఆలయాల అభివృద్ధి పనుల నిర్మాణం కోసం ప్రజల విన్నపం మేరకు ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి రు.85 లక్షలు మంజూరు చేసినట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి వెల్లడించారు.జగిత్యాల నియోజక వర్గంలోని వివిధ ఆలయాల అభివృద్ధి పనులకు మంజూరు చేసిన నిధులు జగిత్యాల కోదండ రామాలయం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రు.10 లక్షలు, కిచేన్ స్టోర్ రూం నిర్మాణం కోసం రు.10 లక్షలు, జగిత్యాల పట్టణంలోని ఎడ్ల అంగడి సమీపంలోని రామాలయం ప్రహారీ నిర్మాణానికి రు.10 లక్షలు, లక్ష్మీపూర్ లోని రామాలయం ప్రహారీ నిర్మాణం కోసం రు.5 లక్షలు,కన్నపూర్ ఎల్లమ్మ దేవాలయం ప్రహారీ నిర్మాణానికి రు.5 లక్షలు, పొరండ్ల గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం ప్రహారీ కోసం రు.5 లక్షలు, లింగం పేటలోని శివాలయం ప్రహారీ నిర్మాణానికి రు.5 లక్షలు,జగిత్యాల పట్టణంలోని గాయత్రి టెంపుల్ ప్రహారి కోసం రు.5 లక్షలు, దగ్గులమ్మ ఆలయం సమీపంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రు.10 లక్షలు, ఉప్పరి పేటలోని హనుమాన్ ఆలయం ప్రహారీకి రు.5 లక్షలు, తాటిపల్లి లోని సురభి గోశాల ప్రహారీ నిర్మాణం కోసం రు.10 లక్షలు, బీర్ పూర్ మండలం కోల్వాయి లోని ఎల్లమ్మ ఆలయ ప్రహారీ కి రు.5 లక్షలు ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి మంజూరు చేసీనట్లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు.నియోజక వర్గంలోని ఆలయాల అభివృద్ధి పనుల నిర్మాణం కోసం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రు.85 లక్షలు మంజూరు చేయడం పై నియోజక వర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేయడం తోపాటు, నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# గంజాయి ముటా గుట్టు రట్టు చేసిన గొల్లపల్లి పోలీసులు

**- నిందితుల వివరాలు వెల్లడించిన డిఎస్పీ రఘు చందర్**

**జగిత్యాల** గంజాయి తరలిస్తున్న ముఠాను జగిత్యాల జిల్లా గొల్లపల్లి పోలీసులు పెట్టుకున్నారని జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ తెలిపారు.జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రిత్ సింగ్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లలో గంజాయి నిర్మూలనకు జగిత్యాల డి ఎస్పీ రఘు చందర్ ఆద్వర్యంలో, ధర్మపురి సీ ఐ రామ్ నరసింహా రెడ్డి , గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ సిబ్బందితో ప్రత్యేక టీం లు ఏర్పాటు చేసి గంజాయి తరలిస్తున్న నిందితులను పోలీసులు పట్టుకున్నారని శనివారం పోలీసులు తెలిపారు.జగిత్యాల డిఎస్పీెలిపిన వివరాల ప్రకారం గత రెండు సంవత్సరాల నుండి నిందితులు మారంపెల్లి లక్ష్మణ్ , దొమ్మటి కార్తీక్ గంజాయి తాగుటకు బానిస అయ్యారని ఖర్చులకు డబ్బులు లేకపోవడంవలన, గంజాయి ఎక్కడైన తక్కువ ధరకు కొని, ఇక్కడకు తీసుకవచ్చి తాగే అంత తాగి మిగిలిన గంజాయి ఎక్కువ ధరకు అమ్మితే పైసలు ఎక్కువ వస్తయని దాని తోటి వారి ఖర్చులు తీర్చుకుంటు, జల్సాలు చేయవచ్చని నిందితులు నిర్ణయించుకున్నారు. గంజాయి ఎక్కడ దొరుకుతుందని తెలుసుకోగ వారి స్నేహితుడు పెగడపెల్లి కి చెందినా అజయ్ ఒడిస్సా రాష్ట్రాములో నూకరాజు అనే వ్యక్తి వద్ద గంజాయి తక్కువ ధరకు దొరుకుతుందని, అతని వద్ద గంజాయి తీసుకొని వస్తే మనం వాడుకుని మిగిలింది ఎక్కువ ధరకు అమ్ముకున్దామని అజయ్ చెప్పి, నూకరాజు యొక్క అడ్రస్స్ ఇచ్చారని డిఎస్పీ తెలిపారు., నిందితులు పల్సర్ బైక్ ఒడిస్సా లో నూకరాజును కలువగా, నూకరాజు గంజాయి 13.24 కిలోలు, చరాస్ 40 గ్రాముల అట్టి వాటిని బ్యాగులో వేసుకొని, అక్కడే పడుకొని బైక్ మీద భద్రాచలం, కరీంనగర్ మీదుగా అబ్బాపూర్ కి వస్తుండగా సాయంత్రం చిల్వకోడూర్ టీ జంక్షన్ వద్దకు రాగేనే నిందితులను పట్టుకొని నిందుతుల వద్ద నుండి 13.24 కిలోల గంజాయి, 40 గ్రామ్స్ చరాస్, రెండు సెల్ ఫోన్లు ,ఒక పల్సర్ బైక్ ని స్వాదీనపర్చుకున్నామని వివరించారు. స్వాదీన పరచుకున్న గంజాయి , చెరాస్ రూ.2.65 లక్షల విలువ వుంటుందని డిఎస్పీ రఘు చందర్ తెలిపారు. పట్టుపడిన నిందితులు మారంపెల్లి లక్ష్మణ్, గ్రామం బాలపల్లి, జగిత్యాల రూరల్ మండలం కాగా 2. దొమ్మటి కార్తీక్ అబ్బాపూర్ గ్రామ0 మండలం గొల్లపల్లిలు పట్టుబడ్డారని మిగిలిన ఇద్దరు 3. అజయ్ పెగడపల్లి .4. నూకరాజు, ఒడిస్సాకు చెందిన ఇద్దరు పరారీలో ఉన్నారని తెలిపారు. నిందితులను పట్టుకొని గంజాయి 13.282 కిలోలను సీజ్ చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన జిల్లా నోడల్ ఆఫీసర్, ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు గారు, ధర్మపురి సి ఐ రాం నరసింహా రెడ్డి ,గొల్లపల్లి ఎస్సై చిర్ర.సతీష్, సిబ్బంది జె.వేణు, హలీం,లక్ష్మణ్, రమేష్, వేణు , సి డి ఆర్ వింగ్ సిబ్బందిని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రిత్ సింగ్ అభినందించారు.



# క్లాసిక్ టైటిల్‌తో వచ్చేస్తున్న అల్లరోడు

క్లాసిక్ టైటిల్ వైపు కన్నేయాలంటేనే చాలా మంది హీరోలు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తుంటారు. కానీ అల్లరి నరేష్ మాత్రం.. అది నాదే.. నాకోసమే అప్పుడు ఆ టైటిల్ పెట్టారేమో అన్నట్లు వాడేస్తుంటారు. తాజాగా మరో క్లాసిక్ టైటిల్‌తో వచ్చేస్తున్నారు అల్లరోడు. అన్నట్లు సీరియస్ లకు బ్రేక్ ఇచ్చి.. కామెడీ వైపు అడుగేస్తున్నారీయన. మరి నరేష్‌లో ఈ మార్పుకు కారణమేంటి..? అల్లరి నరేష్‌ను ఇలా చూడ్డం కంటే.. కామెడీ రోల్స్‌లో చూడ్డానికే ఎక్కువగా ఇష్టపడుతుంటారు ఆడియన్స్. ఆయన సీరియస్ రోల్స్ కూడా ఇరగదీస్తారు.. అందులో ఎలాంటి అనుమానం లేదు. ఆల్రెడీ ప్రూవ్ చేసుకున్నారు కూడా.కానీ నరేష్‌లో ఉండే నవ్వుల్ని మాత్రం మిస్ అవ్వకూడదనుకుంటున్నారు ప్రేక్షకులు. అందుకే కొన్నాళ్లు సీరియస్ లకు బ్రేక్ ఇచ్చి.. మళ్లీ కామెడీ వైపు అడుగులేస్తున్నారు.. పాత నరేష్‌ను బయటికి తెస్తున్నారు.రెండేళ్ల కింద నాందీతో సీరియస్ టర్న్ తీసుకున్న నరేష్.. తర్వాత మారేడుమిల్లి నియోజకవర్గం, ఉగ్రం లతో వచ్చారు. ఈ మధ్యే నా సామిరంగాలోనూ నవ్విస్తూనే.. ఏడిపించారు నరేష్. ప్రస్తుతం సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు దర్శకత్వంలో బచ్చల మల్లిలో సీరియస్ రోల్ చేస్తున్నారు.

తాజాగా అంకం మల్లి దర్శకత్వంలో ఆ ఒక్కటి అడక్కు చేస్తున్నారు నరేష్. దీని టీజర్ విడుదలైందిప్పుడు. పెళ్లి కాన్సెప్ట్‌తో ఆ ఒక్కటి అడక్కు వస్తుంది. టీజర్‌తోనే లో ఎంటర్‌టైన్మెంట్‌కు ఢోకా ఉండదని అర్థమవుతుంది.గతంలోనూ పాత టైటిల్స్ బాగా వాడుకున్నారు నరేష్. ఈ చిత్రంలో ఫరియా అబ్దుల్లా హీరోయిన్. బంగారు బుల్లోడు, యముడికి మొగుడు, అహ నా పెళ్లంట లాంటి క్లాసిక్ టైటిల్స్‌తో లు చేసారు నరేష్. ఇప్పుడు వాళ్ల నాన్నగారి ఆ ఒక్కటి అడక్కు టైటిల్ వాడుకుంటున్నారు. మరి ఇదెలా ఉండబోతుందో చూడాలి.

# ఒకే పాత్రతో 'నేటి భారతం' సినిమా..



ఒకే పాత్రతో- సామాజిక సందేశంతో రూపొందిన నేటి భారతం సినిమాలు భరత్ పారేపల్లి దర్శకత్వంలో డా.యర్రా శ్రీధర్ రాజు నటిస్తూ నిర్మించారు. ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాలు జరుపుకుంటోన్న ఈ సినిమా త్వరలో విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ రోజు ఈ సినిమా ట్రైలర్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా నటుడు, నిర్మాత డా. యర్రా శ్రీధర్ రాజు మాట్లాడుతూ%ౌ--%కరోనా తర్వాత వచ్చిన ఆర్థిక, సామాజిక స్థితి గతులపై ఈ సినిమా ఉంటుంది, ముఖ్యంగా పాలసీ మేకింగ్ తో పాటు ఆ పాలసీల వెనకాల రాజకీయ నాయకులు స్వార్థాలు, వాటి అమలు తీరు ఇలా పలు సోషల్ ఇష్యూస్ పై మా 'నేటి భారతం' సినిమా చేశామని అన్నారు. కీర్తి శేషులు పెద్దాడమూర్తి ఈ సినిమాకి అద్భుతమైన మాటలు, పాటలు అందించారని, ఇందులో నేను జర్నలిస్ట్ పాత్రలో నటించానని అన్నారు. దీనికి తెరవెనుక హీరో దర్శకుడు భరత్ పారేపల్లి. తనతో నేను విద్య, వైద్యం మీద మేరాభారత్ మహాన్ అనే సినిమా చేశాను. దానికి మంచి పేరొచ్చింది. అందులో నేను మంచి పాత్రలో నటించా. ఆ ఇన్‌స్పిరేషన్ తో ఒకే పాత్రతో నేటి భారతం సినిమా చేశాను. ఈ సినిమాలో ఏపీ రాజధాని ఇష్యూతో పాటు, విశాఖ స్టీల్ ప్లాంట్ లాంటి సున్నితమైన అంశాల గురించి కూడా చర్చించాము. ఏ వ్యక్తిని కించపరచకుండా కేవలం పాలసీ మేకింగ్ గురించి మాత్రమే మా సినిమాలో చూపించామని, జర్నలిస్ట్ అంకితభావం, తెగింపు మా సినిమాలో చూపిస్తున్నామన్నారు. దర్శకుడు భరత్ పారేపల్లి మాట్లాడుతూ నేటి భారతం చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నా, శ్రీధర్ రాజు అద్భుతమైన పెర్ఫార్మెన్స్ చేశారు అన్నారు.

# ఎర్రచీరలో కళ్లు చెదిరే అందం..



సౌత్ ఇండస్ట్రీలో పాపులర్ హీరోయిన్ ఐశ్వర్య మీనన్. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్?గా ఉండే ముద్దుగుమ్మ.. ఇప్పుడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. ఎర్రచీరలో మతిపోగొట్టే అందంతో మైమరపిస్తుంది. ఈ బ్యూటీ పంచుకున్న ఫోటోస్ పై నెటిజన్స్ భిన్నంగా రియాక్ట్ అవుతున్నారు. మోడల్‌గా సినీ రంగ ప్రవేశం చేసిన ఆమె తమిళం, మలయాళం, కన్నడ, తెలుగు భాషల్లో నటించింది. సిద్ధార్థ్ నటించిన 'కాదలిల్ సొతప్పనువు ఎలా' తో కోలీవుడ్‌లో నటిగా రంగప్రవేశం చేసింది. సౌత్ ఇండస్ట్రీలో పాపులర్ హీరోయిన్ ఐశ్వర్య మీనన్. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్?గా ఉండే ముద్దుగుమ్మ.. ఇప్పుడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. ఎర్రచీరలో మతిపోగొట్టే అందంతో మైమరపిస్తుంది. ఈ బ్యూటీ పంచుకున్న ఫోటోస్ పై నెటిజన్స్ భిన్నంగా రియాక్ట్ అవుతున్నారు.మోడల్‌గా సినీ రంగ ప్రవేశం చేసిన ఆమె తమిళం, మలయాళం, కన్నడ, తెలుగు భాషల్లో నటించింది. సిద్ధార్థ్ నటించిన 'కాదలిల్ సొతప్పనువు ఎలా' తో కోలీవుడ్‌లో నటిగా రంగప్రవేశం చేసింది.

గ్లోబల్ సూపర్ స్టార్ మిర్చి శివ సరసన 'తమిళపటం' సెకండ్ పార్ట్ లో నటించి క్రేజ్ అందుకుంది ఈ ముద్దుగుమ్మ.కేరళలోని చెందమంగళంలో 1995 మే 8న జన్మించిన ఈ బ్యూటీ.. తమిళనాడులోని ఈరోడ్ లో పెరిగింది. ఎస్ఆర్ఎమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో ఇంజనీరింగ్ పూర్తిచేసింది ఈ ముద్దుగుమ్మ.

గ్రాడ్యుయేషన్ పూర్తికాగానే నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది ఐశ్వర్య.తెలుగులో స్పై చిత్రంలో నటించింది టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఈ మూవీతోనే తెలుగు తెరకు పరిచయమైనప్పటికీ ఆశించిన స్థాయిలో గుర్తింపు మాత్రం రాలేదు. దీంతో మళ్లీ కోలీవుడ్ ఇండస్ట్రీకి షిఫ్ట్ అయ్యింది ఐశ్వర్య.

# నువ్వు లేవంటే నమ్మలేకపోతున్నా



ఒకప్పుడు క్రేజీ హీరోయిన్ గా రాణించింది ఛార్మి. 2001లో వచ్చిన నీతోడు కావాలి తో ఛార్మి హీరోయిన్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. ఆ తర్వాత వరుసగా లు చేసినా అంతగా గుర్తింపు రాలేదు. 2004లో వచ్చిన శ్రీ ఆంజనేయం తో ఈ చిన్నది క్రేజ్ సొంతం చేసుకుంది. పేరుకు భక్తి చిత్రమే అయినా.. ఈ లో ఛార్మి అందాలతో రెచ్చిపోయింది. గ్లామర్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ చిన్నది. చాలా ల్లో నటించా ఛార్మికి సాలిడ్ హిట్ మాత్రం పడలేదు. 2005లో జ్యోతిలక్ష్మీ అనే లో నటించింది. డైనమిక్ డైరెక్టర్ పూరిజగన్నాథ్ దర్శకత్వం వహించిన ఈ లో వేశ్య పాత్రలో నటించింది ఛార్మి. ఇక ఇప్పుడు ఈ చిన్నది నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టింది. పూరిజగన్నాథ్ తో కలిసి ఆమె కొన్ని లను నిర్మించింది.ప్రస్తుతం పూరిజగన్నాథ్ దర్శకత్వంలో డబుల్ ఇస్మార్ట్ శంకర్ ను నిర్మిస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా ఛార్మి ఓ ఎమోషనల్ పోస్ట్ ను షేర్ చేసింది. ప్రముఖ ఫోటోగ్రాఫర్ సెంథిల్ సతీమణి రూహి అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసిందే. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె నిన్న మధ్యాహ్నం కన్నుమూశారు. సెంథిల్ సతీమణి మరణ వార్త విని సినీ లోకం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.చాలా మంది సినీ సెలబ్రెటీలు ఆమె మృతికి సంతాపం తెలిపారు. చాలా మంది సెలబ్రెటీలకు రూహి యోగా నేర్పించారు. దాంతో ఆమెకు ఇండస్ట్రీలో చాలా మంది స్నేహితులయ్యారు. వారిలో ఛార్మి ఒకరు. ఇక ఇప్పుడు రూహి మరణ వార్త విని ఛార్మి ఎమోషనల్ అయ్యారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో ఓ పోస్ట్ ను షేర్ చేశారు." నీ గురించి ఇలా నేను పోస్ట్ చేస్తానని ఎప్పుడూ అనుకోలేదు.. మై డియర్ రూహి.. నేను ఇప్పటికీ షాక్ లోనే ఉన్నాను.. నాకు మాటలు కూడా రావడం లేదు.. నీ గురించి వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలు కావాలని కోరుకుంటున్నాను.. మనం చివరగా కూడా ఎంతో సరదాగా, నవ్వుతూ ఎన్నో కబుర్లు చెప్పుకున్నాం.. మనది 18 ఏళ్ల బంధం.. ఇక నిన్ను ఎప్పటికీ మిస్ అవుతాను.. నీ ఆత్మకు శాంతి కలగాలి" అంటూ ఎమోషనల్ అయ్యారు ఛార్మి.

# చై, పల్లవి కెమిస్ట్రీ సూపర్ అంటున్న ఫ్యాన్స్



అసలే వేలెంటైన్స్ డే... సినీ సర్కిల్స్ నుంచి ఎవరు ఎలాంటి కంటెంట్ రిలీజ్ చేస్తారా? అని యూత్ వెయిటింగ్. అలాంటివారందరికీ ఫుల్ మీల్స్ పెట్టేసింది తండేల్ టీమ్. బుజ్జి తల్లీ అంటూ నాగచైతన్య రిలీజ్ చేసిన తండేల్ రీల్ ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతోంది. చై, పల్లవి కలిసి చేసిన ఈ రీల్ గురించి స్పెషల్ డిస్కషన్ షురూ అయింది. తండేల్ గ్లింప్స్ విడుదలైనప్పుడే సూపర్‌డూపర్ సక్సెస్ టాక్ తెచ్చుకుంది. నెట్టింట్లోనూ బోలెడన్ని రీల్స్ కనిపించాయి. అసలే వేలెంటైన్స్ డే... సినీ సర్కిల్స్ నుంచి ఎవరు ఎలాంటి కంటెంట్ రిలీజ్ చేస్తారా? అని యూత్ వెయిటింగ్. అలాంటివారందరికీ ఫుల్ మీల్స్ పెట్టేసింది తండేల్ టీమ్. బుజ్జి తల్లీ అంటూ నాగచైతన్య రిలీజ్ చేసిన తండేల్ రీల్ ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతోంది. చై, పల్లవి కలిసి చేసిన ఈ రీల్ గురించి స్పెషల్ డిస్కషన్ షురూ అయింది.తండేల్ గ్లింప్స్ విడుదలైనప్పుడే సూపర్‌డూపర్ సక్సెస్ టాక్ తెచ్చుకుంది.

నెట్టింట్లోనూ బోలెడన్ని రీల్స్ కనిపించాయి. వాటన్నిటినీ చూసి ఫిదా అయిన చై, సాయిపల్లవి తమ ఓన్ రీల్‌ని వేలెంటైన్స్ డే రోజు పోస్ట్ చేశారు. హైదరాబాద్‌లో నాగచైతన్య , ఫారిన్ కంట్రీలో సాయిపల్లవి... ఉన్న చోట ఉంటూనే చేసిన ఈ రీల్ ఇప్పుడు యూత్‌ని ఫిదా చేస్తోంది.తండేల్ అనౌన్స్ మెంట్ వచ్చినప్పటి నుంచే చై, సాయిపల్లవి జోడీ మీద, వాళ్ల ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ మీద ఫుల్ హోప్స్ పెట్టుకున్నారు జనాలు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో జరిగే ప్రేమకథతో తండేల్ తెరకెక్కుతోంది. ఆల్రెడీ ఈ ఇద్దరూ కలిసి చేసిన లవ్‌స్టోరీని గుర్తుచేసుకుంటున్నారు ఫ్యాన్స్.నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చేసిన లవ్‌స్టోరీని మరిపించేలా తండేల్ ఉంటుందన్నది మొదటి నుంచీ వినిపిస్తున్న మాట. దానికి తోడు వీరిద్దరికీ మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ నడుస్తోందంటూ చెవులు కొరుక్కునేవాళ్లు కూడా లేకపోలేదు.

ఆల్రెడీ వినిపిస్తున్న ఇలాంటి గాసిప్స్ కి బలం చేకూర్చేలా ఈ రీల్ ఉందన్నది నెట్టింట్లో ఊపందుకున్న మాట. సామ్ నుంచి విడిపోయాక, చైతూ రిలేషన్‌షిప్స్ గురించి రకరకాల వినిపించాయి. చైతన్య వాటి గురించి ఎప్పుడూ స్పందించలేదు. అయితే, వేలంటైన్స్ డేకి రిలీజ్ అయిన ఈ రీల్ చూసిన వారు మాత్రం, తండేల్ ప్రమోషన్‌కి ఆ కాన్సెప్ట్ ని భలే వాడుకున్నారే అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# 19 ఏళ్లకే 'దంగల్' నటి కన్నుమూత



సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. అమీర్ ఖాన్ హిట్ సినిమా 'దంగల్'లో చిన్నారి బబితా ఫోగట్ పాత్ర పోషించిన బాల నటి సుహానీ భట్నాగర్ తాజాగా కన్ను మూశారు. ఈ వార్త సినీ పరిశ్రమలోని అందరినీ కలచివేసింది. సుహాని కేవలం 19 ఏళ్లకే ఈ ప్రపంచానికి వీడ్కోలు పలికింది. సుహాని గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోందని, ఆ అనారోగ్యం కారణంగా సుహాని శనివారం మరణించారని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. దంగల్ సినిమాలో బబితా ఫోగట్ పాత్రతో సుహానీ భట్నాగర్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఈ పరిస్థితుల్లో సుహాని మృతి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. 19 ఏళ్లకే సుహాని కన్నుమూసిందంటే అభిమానులు నమ్మలేకపోతున్నారు. ఇక అందుతున్న సమాచారం మేరకు సుహాని మరణానికి కారణం ఆమె శరీరం మొత్తం నీరు పట్టడం అని అంటున్నారు. కొంత కాలం క్రితం సుహానీకి యాక్సిడెంట్ అయిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఆమె కాలు ఫ్రాక్చర్ అయింది. అదే సమయంలో, చికిత్స కోసం తీసుకున్న మందులకి సైడ్ ఎఫెక్ట్స్ వచ్చాయని తెలుస్తోంది. వాటి కారణంగా ఆమె శరీరంలో నీరు పేరుకుపోవడం మొదలైంది. ఇక ఆ కారణంగా ఆమె చాలా కాలం నుంచి ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. అలా చికిత్స పొందుతూ ఆమె ఈరోజు మరణించింది. ఇక ఈ రోజు సుహాని అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు సమాచారం. సుహాని చిన్న వయసులోనే పెద్ద పేరు సంపాదించింది. అమీర్ ఖాన్ బ్లాక్ బస్టర్ చిత్రం 'దంగల్' (2016)లో బబితా ఫోగట్ పాత్రను పోషించి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. సినిమాలో ఆమె నటనకు ప్రశంసలు అందాయి. ఇదే కాక ఆమె అనేక టెలివిజన్ వాణిజ్య ప్రకటనలలో కూడా కనిపించింది. అయితే 'దంగల్' తర్వాత చాలా సినిమాల నుంచి ఆఫర్లు వచ్చినా నటనకు విరామం ఇవ్వాలని సుహాని నిర్ణయించుకుంది. ఆమె చదువుపై దృష్టి పెట్టాలనుకుంది. చాలా ఇంటర్వ్యూలలో, సుహాని తన చదువు పూర్తి చేసిన తర్వాత, తాను తిరిగి సినిమా పరిశ్రమకు రావాలని అనుకున్నట్లు చెప్పింది. కానీ అది తీరని కోరికగానే మిగిలిపోయింది.

# హైదరాబాద్ రోడ్లపై ఎక్కడ చూసిన

# చెత్తకుప్పలు - ప్లాస్టిక్ వ్యర్థాలు

- పారిశుధ్యం నిర్వహణపై నిర్లక్ష్యం
- రోడ్లపై పేరుకు పోతున్న చెత్తగుట్టలు, ప్లాస్టిక్ కవర్లు
- చెత్త సేకరించినప్పటికి డంపింగ్ యార్డులు లేక రోడ్ల ప్రక్కన డంపింగ్
- రోడ్లపై మురుగు నీటి ప్రవాహాలు పెరగనున్న అంటువ్యాధులు
- ముక్కు పిండి ట్యాక్స్ లు వసూలు చేస్తున్నను కనీస అవసరాలు కనుమరుగు
- చెత్త కుప్పలు తొలగించడంలో జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యం
- సర్కిల్ లలో చెత్తకుండీల ఎత్తివేతతో నేరుగా రోడ్లపైననే చెత్త డంపింగ్





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** విశ్వనగరంగా ప్రసిద్ధి గాంచి పరిశుభ్రమైన నగరంగా కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్నోసార్లు అవార్డులను పొందిన మన గ్రేటర్ హైదరాబాద్ నగరంలో దుమ్ముకొట్టుకు పోయి రోడ్ల వెంబడి ఇరవైపులా పాస్టిక్ వ్యర్థాలతో చెత్తగుట్టలు పెరుకుపోయాయి. మహానగర అందల సోయగాలు చూడాలంటే కేవలం విఐపీలు నివసించే ప్రాంతాలు మాత్రమే వెళ్ళాలి. కాని సామాన్యులు నివసించే ప్రాంతాలలో మాత్రం అభివృద్ధుకి నోచుకోని డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లపై ప్రవహించే మురుగునీరుతో అస్తవ్యస్తంగా మారిన రోడ్లు తదితర కనీస అవసరాలకు కూడా నోచుకోని ప్రాంతాలు. జీహెచ్ఎంసీ తో పాటు మున్సిఫల్ కార్పోరేషన్లు, మున్సిపాలిటీలలో పారిశుద్ధ కార్యక్రమాలపై అధికారుల తీవ్ర నిర్లక్ష్యం ఫలితంగా పలు కాలనీలు మురికి కూపాలుగా మారాయి.

## ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపం

రోడ్లపై ప్లాస్టిక్ వ్యర్థాల, చెత్తను వేస్తుడడంపై సంబందిత అధికారుల పర్యవేక్షణలో చోటు చేసుకున్న నిర్లక్ష్యమే ప్రదాన కారణం. రోడ్లపై చెత్త వేయరాదని పనిచేయని సీసీ కేమెరాలు,నోటీస్ బోర్డులు పెట్టినంత మాత్రాన పెద్దగా ఉపయోగం ఉండదు. వాటికి తగట్లుగా చెత్త వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే కొంతలో కొంతైనా ఫలితం రావచ్చు. కాని మన అధికారులకు ఆ పని చేయడంలో చిత్తశుద్ది ఉందా అనేది ప్రశ్నార్థకమే.నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో రోడ్లపై నీటి ప్రవాహలు లేకుండ పారిశుధ్యం సక్రమంగా ఉండేల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రత్యేక దృష్టి సారించాలి

పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎదురవుచున్న అసౌకర్యాన్ని పరిష్కరించి శానిటేషన్‌పై అవగాహన కల్పించాలి. అలాగే వాతావరణ మార్పులతో తలెత్తే అనారోగ్య సమస్యలపై ప్రజలను అప్రమత్తంచేయాల్సి ఉంది

## అందుభాటులో లేని డంపింగ్ యార్డులు

గత ప్రభుత్వం హయాంలో ఎంతో ప్రాధాన్యతనిస్తు ప్రారంభించిన స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమం చెత్త కొట్టుకు పోయింది. కొందరు కార్మికులకు సబ్సీడిపై వాహణాలు ఇచ్చి కాలనీలలో ఇంటింటి నుండి తడి - పోడి చెత్తను సేకరించడం హర్షంచాల్సిన విషయమైనప్పటికి సేకరించిన చెత్తను వేసేందుకు డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయకపోవడం శోచనీయం. దీంతో చెత్తను ప్రధాన రహదారులకు ఇరవైపుల డంపింగ్ చేయడంతో ఆయా మార్గాలలో ముక్కు పుటాలదిరిపోయే దుర్వాసన వెదజల్లుతుండడంతో పలు కాలనీలలో ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలతో సతమతమవుచున్నారు. అంతేకాక చికన్, మటన్ సెంటర్లు, దుకాణలలోని వ్యర్థ పదార్థాలను, హెూటల్స్ లలో మిగిలిపోయిన ఆహర పదార్థాలను రోడ్లపై వేయడంతో తీవ్ర ఇబ్బందికర పరిస్థితులు దాపురించాయి. ఇక పారిశుద్ధ కార్మికులు చెత్తను కాల్చివేయడంతో పర్యావరణానికి అత్యంత ప్రమాదకరమైన ప్లాస్టిక్ వస్తువులు, కవర్లు అగ్నికి ఆహుతి కావడం వల్ల వెలువడే కాలుష్యాంతో ప్రజలు క్యాంసర్ వంటి భయంకర రోగాలకు బారిన పడే ప్రమాధం పొంచి ఉంది.

## చెత్త కుండిల ఎత్తివేతే ఈ దుస్థితుకి కారణం

స్వచ్ఛ హైదరాబాద్ పేరిట గత ప్రభుత్వ తీసుకున్న అనాలోచిత చర్యల వల్లే నేడు రోడ్లపై చెత్త గుట్టలు పేరుకు పోవడానికి ప్రధాన కారణం. ప్రధాన సర్కిళ్ళ లో ఉన్న చెత్త కుండీలలో ఆయా ప్రాంతంలో నివసించే వారు తమ ఇండ్లలో ఉన్నచెత్తను కుండీలలో వేసేవారు అక్కడి నుండి పారిశుద్య కార్మకులు ఆ చెత్తను డంపింగ్ యార్డులకు తరలించేవారు కాని గత బీఅర్ఎస్ ప్రభుత్వ హయాంలో చెత్తకుండీలను తొలగించడంతో ఇండ్లలో పేరుకు పోయిన చెత్తను నేరుగా రోడ్లపై వేయడంతో నగరమంతా చెత్తమయంగా మారి అనారోగ్య సమస్యలను సృష్టిస్తున్నాయి. చెత్త సేకరణ డంపింగ్ యార్డుల విషయంలో ప్రభుత్వం పునరాలోచించి ప్రజా సమస్యలపై దృష్టి సారించి ఆరోగ్య తెలంగాణ వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రభుత్వ స్థలాలు కాపాడడంలో

# ఎమ్మార్వో విఫలం

- ఎమ్మార్వోల చేతి చేతివాటం వల్లే ప్రభుత్వ స్థలలు కనుమరుగు - లంచాలకు అమ్ముడుపోతున్న ఎమ్మార్వోలపై కఠిన చర్యలు ఏవి.?
- కీసర మండల తహసిల్దార్ ఆర్ఐ ల అవినీతిపై ఏసీబీ దాడులు ఎప్పుడు.?




**నాగారం (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ భూములను కాపాడడంలో రెవిన్యూ అధికారులు పూర్తిగా విఫలం చెందారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ స్థలాలు భారీగా కబ్జాకు గురయినాయి అనడంలో ఎలాంటి సందేహం లేకుండా పోయింది. ప్రస్తుతం కూడా రెవెన్యూ అధికారులు గత ప్రభుత్వ అవినీతిని ఇంకా కొనసాగుతున్నామన్న ఆలోచనలో ఉన్నట్టున్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కూడా అధికారుల అవినీతి ఏం తగ్గడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కీసర రెవెన్యూ పరిధిలోని రాంపల్లి గ్రామం నందు సర్వేనెంబర్ 316 లో అసైన్డ్ భూమి ని కొంతమంది అక్రమార్కులు చిన్నచిన్న ప్లాట్లుగా చేసి అమాయక ప్రజలకు దాదాపు 20 లక్షల వరకు అన్ని సొమ్ము చేసుకుంటున్నట్లు స్థానికులు ఆరోపించారు. ఈ కథంగమంతా ఆర్ఐ ఎమ్మార్వో అనుమతులతోనే జరుగుతుందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.



### ఆర్ఐ,ఎమ్మార్వో కనుసైగల్లో..

రాంపల్లి లోని సర్వే నంబర్ 316 అసైన్డ్ భూమిలో అక్రమంగా ఏర్పాటు చేసిన ప్లాట్లకు కీసర రెవిన్యూ పరిధిలోని ఎమ్మార్వో ఆర్ఐ పూర్తిగా సహకరించడంతో అక్రమంగా నిర్మాణాలు వెలుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలు పత్రికలో కథనాలు రావడంతో అధికారులు తూతూ మంత్రంగా కూల్చివేతలు చేసి కబ్జాదారులకు పూర్తిగా సహకరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు ఈ విధంగా ప్రభుత్వ స్థలాలను కాపాడును పూర్తిగా విఫలం చెందితే భవిష్యత్తులో ప్రభుత్వ స్థలాలు లేకుండా పోతాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. సర్వేనెంబర్ 316 అసైన్డ్ భూమిలో వెలిసిన అక్రమాలను ఒకేసారి పూర్తిగా కూల్చివేయకుండా తూతూ మంత్రంగా కూల్చివేసి మౌనంగా వహించడం రెవిన్యూ అధికారులకు పరిపాటిగా మారిందని ఇలాంటి తహసిల్దార్ల పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ విషయం మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లిన ఆయన మౌనంగా ఉండడం పలు అనుమానాలకు తావిస్తుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ల నిర్లక్ష్యం వల్లనే ప్రభుత్వ స్థలాలు కనుమరుగైపోతున్నాయని బాధ్యతారాహిత్యంలో కలెక్టర్లు పూర్తిగా విఫలం చెందుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.






### తూతూ మంత్రంగా కూల్చివేతలు ఎందుకు.?

రాంపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 316 అసైన్డ్ భూమిలో వెలిసిన అక్రమ నిర్మాణాలను ఒకేసారి పూర్తిగా కూల్చివేయకుండా రెవెన్యూ అధికారులు కాలక్షేపం చేస్తూ పార్ట్ పార్ట్ లుగా కులుస్తామని తూతూ మంత్రంగా రెండు నిర్మాణాలను కూల్చివేసి చేతులు దులుపుకోవడం పను అనుమానాలకు తావిస్తోంది. అధికారుల అవినీతి వల్లే ప్రభుత్వ స్థలాలు కబ్జా జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన కలెక్టర్ స్పందించి అసైన్డ్ భూమిలో వెలసిన ఈ అక్రమ నిర్మాణాలను పూర్తిగా కూల్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.

# మేడారంలో తాత్కాలిక బస్ స్టేషన్

## ప్రారంభించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** మేడారంలో భక్తుల కోసం తాత్కాలిక బస్ స్టేషన్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. 55 ఎకరాల్లో బెస్ క్యాంప్‌తో కూడిన బస్ స్టాండ్ ను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఒకే సారి 30 వేల మంది క్యూ లైన్లో ఉండేలా బేస్ క్యాంప్ ఏర్పాటు చేశారు అధికారులు. మేడారం వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి సీతక్క వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ , పొంగులేటి సుధాకర్ ప్రారంభానికి రాలేక పోయారని ఆమె వెల్లడించారు. గతంతో పోలిస్తే 20 ఎకరాలను ఎక్కువగా బస్ స్టాండ్ ను విస్తరించామని ఆమె పేర్కొన్నారు. భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశామని, రెండు సంవత్సరాల కొకసారి సమ్మక్క, సారక్క వన దేవతలు బయటకు వస్తారన్నారు. డబ్బులతో సంబంధం లేకుండా ప్రజలు వచ్చే పండుగ మేడారం జాతర అని ఆమె అన్నారు. వందల కిలోమీటర్లు బంగారాన్ని నెత్తిన పెట్టుకొని వస్తారని, మేడారం కు వచ్చే దారిలో పార్కింగ్, తాత్కాలిక బస్ స్టాండ్లను ఏర్పాటు చేశామన్నారు. మేడారం జాతర విజయవంతం లో టీ ఎస్ ఆర్టీసీ కృషి ఎంతో ఉంటుందని, భక్తులు స్వీయనియంత్రణ తో దర్శనం చేసుకోవాలనీ కోరుతున్నామన్నారు. తెలంగాణలోని ములుగు జిల్లాలో ఫిబ్రవరి 21న ప్రారంభమయ్యే ప్రసిద్ధ గిరిజన జాతర సమ్మక్క సారక్క మేడారం జాతర కోసం రైల్వే మంత్రిత్వ శాఖ ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది . ఫిబ్రవరి 21 నుండి ఫిబ్రవరి 24 వరకు రైళు నడపనున్నట్లు కేంద్ర పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుండి ద్వైవార్షిక కార్యక్రమం కోసం భక్తులు మేడారం వెళ్లేందుకు ఈ ప్రత్యేక రైళ్లు దోహదపడతాయి. ప్రత్యేక రైళ్లు 07017/07018 సిర్పూర్ కాగజ్‌నగర్ - వరంగల్ - సిర్పూర్ కాగజ్‌నగర్, 07014/07015: వరంగల్ - సికింద్రాబాద్ - వరంగల్ , 07019/0720 నిజామాబాద్ - వరంగల్ - నిజామాబాద్ ఈ రైళ్లు సికింద్రాబాద్, హైదరాబాద్, సిర్పూర్ కాగజ్‌నగర్, బెల్లంపల్లి, మంచిర్యాలు, రామగుండం, పెద్దపల్లి, జమ్మికుంట, భోంగీర్, జనగాం, ఘన్‌పూర్, కామారెడ్డి, మనోహరాబాద్, మేడ్చల్, ఆలేరు తదితర ప్రాంతాలకు కనెక్టివిటీని నిర్ధారిస్తాయి. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు, సంరక్షించేందుకు, గిరిజన వర్గాల సంక్షేమానికి నరేంద్ర మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి అన్నారు. సమ్మక్క సారక్క జాతరకు ప్రత్యేక రైళ్లతో పాటు జాతర నిర్వహణకు కేంద్రం రూ.3 కోట్లు మంజూరు చేయనుంది.

# కులగణనపై తలాతోక లేని తీర్మానం

- కుల గణన ఎప్పటి వరకు పూర్తి చేస్తారు
- విధివిధానాలను ప్రకటించండి
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్
- సీఎం రేవంత్‌పై కవిత ఫైర్



హైదరాబాద్,ఫిబ్రవరి17 (ఆర్ఎన్ఎ): ఇటీవల కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా కులగణనను చేస్తామని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ అంశంపై పలు అనుమానాలను లెవనెత్తుతూ బీఆర్ఎస్ పార్టీ మండిపడింది. తాజాగా ఎమ్మెల్సీ కవిత కులగణనపై మరోసారి మీడియాతో మాట్లాడారు. తలాతోక లేని తీర్మానాన్ని ఆమోదించి కులగణనను ఏ విధంగా చేస్తారని కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ కులగణన ఎప్పటిలోగా పూర్తి చేస్తారు ? ఎలా చేస్తారు ? ఏ సంస్థ ద్వారా కులగణన చేయిస్తారు ? బడ్జెట్ లో అందుకు కేటాయించిన నిధులెంతా ? కులగణన లక్ష్యాలేంటి ? అన్న అంశాలపై ప్రభుత్వం తీర్మానంలో స్పష్టత ఇవ్వలేదని ఎండగట్టారు. కులగణన తీర్మానం కంటితుడుపు చర్యగా మభ్యపెట్టే విధంగా ఉందని ధ్వజమెత్తారు. తలాతోక లేని తీర్మానం చేయడం పట్ల తాము తీవ్ర నిరసన తెలియజేస్తున్నామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు సమాధానం చెప్పాలని కవిత ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.బీహార్, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించి నిధులు కేటాయించడమే కాకుండా కులగణన పూర్తి చేయడానికి నిర్ణీత గడువును విధించాయని గుర్తు చేశారు. దాంతో బీహార్ లో బీసీల మొత్తం రిజర్వేషన్లను ఆ రాష్ట్ర ప్రభుత్వం 75 శాతానికి పెంచగలిగిందని, ఎంబీసీలకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, బీసీలకు అదనంగా 28 శాతం కల్పించి 43 శాతానికి పెంచిందని వివరించారు. కాబట్టి బీసీ కులగణనకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీ సబ్ ప్లాన్ కు కూడా చట్టబద్ధత కల్పించాలని, బీసీలకు ఏటా రూ. 20 వేల కోట్లు కేటాయించాలి సూచించారు. అందరికీ ఆరాధ్య దైవమైన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సబ్ ప్లాన్ కు అతీగతీ లేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉన్నట్లు కనిపించడం లేదన్నారు. కౌన్సిల్ లో తాము ప్రశ్నిస్తే కూడా మంత్రులు జవాబు చెప్పలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి బీసీ వ్యతిరేక చరిత్ర అని మండిపడ్డారు. మండల్ కమిషన్ సమయంలో పార్లమెంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా మాట్లాదదారని చెప్పారు. 2011లో యూపీఏ ప్రభుత్వం రూ. 4500 కోట్లు ఖర్చు చేసి దేశవ్యాప్తంగా కులగణన చేసిందని, కానీ నివేదిక మాత్రం బయటపెట్టాలని తెలిపారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఇప్పుడు బీసీల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధ్యత లేకుండా మాట్లాడుతుండడాన్ని ఖండిస్తున్నామని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఒకే కుటుంబ దగ్గర ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా తప్పుబట్టారు. 2011లో దేశవ్యాప్తంగా చేపట్టి కులగణన వివరాలు గాంధీ కుటుంబం దాచిపెట్టుకుందా ? అని ప్రశ్నించారు.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588